


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల


సోమవారం 22 డిసెంబర్ 2025 | 11 పేజీలు





## సర్పంచ్..మోజు తీరింది...

# అప్పులు మిగిలాయి..



సూర్య మెట్‌పల్లి:-

ఎన్నికల మోజు తీరే.. అప్పులు మిగిలే అంటూ సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి చెందిన ఆయా పార్టీల అభ్యర్థులు మనోవేదనలకు గురవుతున్నారు. గ్రామంలో కొంత పలుకుబడి పేరున్న వ్యక్తులను, దశాబ్దాలుగా పార్టీలో పని చేస్తున్న నాయకులను ఆయా పార్టీల నేతలు ఎన్నికల బరిలోకి దింపారు. నిన్న, మొన్న వచ్చిన వాళ్లు ఎక్కడికో వెళ్లారు. నీకు వయస్సు అయిపోతుంది ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు ఎదుగుతావు. నీకు ప్రజల్లో మంచి పేరు ఉంది. అంటూ వారిని పొగిడి పోటికి ఉసిగోలిపారు. నామినేషన్ వేసిన రోజు నుంచి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు అభ్యర్థులు చేసిన అప్పులు ఇప్పుడు వారి మెడకు చుట్టుకున్నాయి.. 2లో

- సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి పాలైన అభ్యర్థుల మనోవేదన.
- గ్రామాన్ని బట్టి రూ.10 లక్షల నుండి 50 లక్షల వరకు ఖర్చు..
- గెలుపు కోసం భూములు, బంగారం, ప్లాట్లు తాకట్టు.
- ఓటమి తర్వాత కనీసం పలకరించని ముఖ్య నేతలు.

### గ్రామాలలో గాంధీ విగ్రహాలను

## టచ్ చేసే దమ్ముందా..

- మోడీ అమిత్ షాలపై ధ్వజమెత్తిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- ఉపాధి హామీ పథకం నుండి గాంధీ పేరు తొలగింపు నిరసిస్తూ సిరిసిల్లలో కాంగ్రెస్ ధర్నా
- హాజరైన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు



సూర్య రాజన్న సిరిసిల్ల.

ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరు తొలగించిన మోడీ,అమిత్ షాలకు గ్రామాల్లో గాంధీ విగ్రహాలను టచ్ చేసే దమ్ముందా? అంటూ ఫైర్ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్. జాతీయ ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరు తొలగించడాన్ని నిరసిస్తూ ఏఐసీసీ పిలుపుమేరకు ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద (మిగతా 2లో)




### అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని

## భర్తను హత్య చేయించిన భార్య,తండ్రి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

- రామడుగు మండలంలో హత్య కేసు ఛేదన
- ఐదుగురు నిందితుల అరెస్ట్ 2లో





## నేడే నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం ..

- గ్రామపంచాయతీలో అవినీతికి అడ్డుకట్టపడేనా ..
- నూతన సర్పంచ్‌లపైన గ్రామాల ప్రజల ఆశలు ..

సూర్య బోయినపల్లి.. 2లో



# సర్పంచ్...మోజు తీరింది.. అప్పులు మిగిలాయి..

**సూర్య మెట్‌పల్లి:-**

### - అప్పుల ఊబిలో అభ్యర్థులు..

గెలుస్తామనే ధీమతో సర్పంచ్ అభ్యర్థులు అందినకాడికి అప్పులు చేశారు. స్థిరాస్తులు కొందరమ్ముకోగా మరి కొందరు తాకట్టు పెట్టారు. ఎన్నికల్లో ఓటమి చెందగానే చేసిన అప్పులు గుర్తుకు వచ్చి భయాందోళనకు గురవుతున్నారు. తమశక్తికి మించి ఎన్నికల్లో మందు, విందు, నగదు పంపిణీకి పెద్ద మొత్తంలో ఖర్చు చేసినా అభ్యర్థులు పరాజయం చెందడంతో ఆ కుటుంబాలకు ఎన్నికల అప్పులు మిగిలాయి..

### - పోటా పోటీగా ఖర్చు..

కొద్దిగా ఎక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలలో రూ. 50 లక్షలకు పైగా ఖర్చు చేయడం సర్పంచ్ ఎన్నికల వేడిని తెలియజేస్తుంది. అనుచరులు, ఆయా పార్టీల కార్యకర్తలు పలువురు చోటా నాయకులను ముందుకు తోయడంతో వారు సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచారు. పోలింగ్ కు ముందు రోజు



రాత్రి ప్రత్యర్థులకు మందు, విందు పార్టీలతో పాటు ఖరీదైన బహుమతులు మటన్, చికెన్ మొబైల్ రిచార్జ్ ప్యాకేజీలు ఇచ్చారు. ఒక్క ఓటు కూడ మిస్ కావద్దన్న పట్టుదలతో వ్యూహాలు రచించారు. డిమాండ్ ఉన్న ఉన్న పంచాయతీల్లో ఒక్కో ఓటుకు రెండు వేల నుంచి ఐదు వేల వరకు కూడా ఇచ్చారు. మేజర్ గ్రామ పంచాయతీల్లో ఖర్చు కోటి రూపాయలు దాటడం గమనార్హం.. ఒక్కో చోట ఇద్దరు ముగ్గురు బరిలో ఉండడంతో పోటీ తీవ్రంగా మారి లెక్కకు మించి ఖర్చులు చేశారు.

### - కరువైన నేతల పలకరింపులు..

లక్షలు ఖర్చు చేసి ఓటమి పాలైన అభ్యర్థులను ఆయా పార్టీల ముఖ్య నేతలు కనీసం పలకరించకపోవడం వారిని మరింత కలవర పెడుతుంది. భారీ మొత్తంలో అప్పులు చేసి ఖర్చు పెట్టుకొని బరిలో నిలిచి ఓటమిని చవిచూసిన అభ్యర్థులను సొంత పార్టీ ముఖ్య నేతల నుంచి కనీస ఓదార్పు లేకపోవడం వారిని మరింత ఆవేదన కలిగిస్తుంది. లక్షలు ఖర్చు చేసిన అభ్యర్థులు తెచ్చిన అప్పులను రాజీకయ భవిష్యత్తును తలచుకుంటూ తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

# గ్రామాలలో గాంధీ విగ్రహాలను టచ్ చేసే దమ్ముందా..

(మొదటి పేజి తరువాయి)

కాంగ్రెస్ శ్రేణులు ధర్నా చేపట్టాయి. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల్లో గాంధీ పేరు తొలగించినంతమాత్రాన ప్రజల హృదయాలనుంచి మహాత్మా గాంధీని తొలగించలేరని చురకలాంటించారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఉపయోగపడే పథకాలను నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. మహాత్మా గాంధీ నేతృత్వంలోనే భారతదేశం స్వాతంత్రం సంపాదించిందని,స్వతంత్ర ఉద్యమంలో బిజెపి పాత్ర ఎక్కడిది అని ప్రశ్నించారు. దేశ ప్రజలను మతాల పేరిట, ప్రాంతాల పేరిట విడదీసి పబ్బం గడుపుకునే బిజెపి, తన పదేళ్ల పాలనలో ఒక్క ప్రజోపయోగ పథకమైన ప్రవేశపెట్టిందా అంటూ ప్రశ్నించారు. త్వరలోనే దేశ ప్రజలు బిజెపికి బుద్ధి చెప్పనున్నారని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి పదవి చేపట్టడం ఖాయమని ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.



### - బిఆర్ఎస్,బిజెపి మధ్య చీకటి బంధం

తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్,బిజెపి పార్టీల మధ్య చీకటి బంధం కొనసాగుతుందని ఆది శ్రీనివాస్ అన్నారు. ఇటీవల బిఆర్ఎస్ ఎంపీలు ప్రధానమంత్రిని కలిసినప్పుడు కెసిఆర్ ఆరోగ్య పరిస్థితి పై ప్రధాని ఆరా తీయడమే దీనికి నిదర్శనం అన్నారు. గతంలో బిజెపి చేసిన చీకటి చట్టాలకు బిఆర్ఎస్ మద్దతు ఇచ్చిందని, రాష్ట్రపతి ఎన్నికల్లో సైతం బిఆర్ఎస్ బిజెపి చీకటి బంధం బయటపడిందన్నారు. ఉపాధి హామీ పథకం నుండి గాంధీ పేరు తొలగిస్తే బిఆర్ఎస్ నాయకులు ఎందుకు స్పందించడం లేదని ఆయన విమర్శించారు. గత రెండు సంవత్సరాలుగా ప్రజా సమస్యలను పట్టించుకోని కేసీఆర్ మునిగిపోతున్న బిఆర్ఎస్ పడవను కాపాడుకునేందుకు ఫామ్ హౌస్ విడిచి బయటకు వస్తున్నాడని విమర్శించారు. తెలంగాణ భవన్ కు కాదు కెసిఆర్ అసెంబ్లీకి రావాలని ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ చురకలాంటించారు. నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, గ్రంథాల సంస్థ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు చీటీ ఉమేష్ రావు, రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు సంగీతం శ్రీనాథ్, జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి, తలారి రాణి నరసయ్య, కచ్చకాయల ఎల్లయ్య, సాబేరా బేగం గౌస్, జిల్లా కార్యవర్గ సభ్యులు, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడే నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం ..

**సూర్య బోయినపల్లి..**

మండలంలోని 23 గ్రామాలలో నేడు నూతన సర్పంచులతో పాటు పాలకవర్గం కొలువు తీరనుంది.గత రెండేళ్లుగా సర్పం చులు లేకపోవడంతో ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోకపోవడంతో పాటు పంచాయతీల్లో అవినీతి ఎక్కువ అయింది.దీంతో గ్రామాలలో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురై ఎవరికి చెప్పుకోలేని స్థితిలో ఉన్నారు.గ్రామాలలో ప్రత్యేక అధికారులుగా నియామకమైన అధికారులు వారి వారి శాఖలలో పని భారం కూడా ఎక్కువ ఉండడంతో గ్రామపంచాయతీలను పట్టించుకోకపోవడం. దీనికి తోడు కార్యదర్శులు మల్టీ పర్పస్ వర్కర్లపై ఆధారపడడం పని భారం కార్యదర్శులు తగ్గించుకోవడంతో మల్టీపర్పస్ వర్కర్లపై ఆధారపడడంతో కొన్ని గ్రామాలలో ప్రజలకు కార్యదర్శి తెలవకపోవడం గమనార్హం. నూతనంగా ప్రమాణస్వీకారం చేయబోతున్న సర్పంచులు గ్రామపంచాయతీలలో జరిగే అవినీతికి అడ్డు కట్ట వేసి గ్రామ ప్రజలకు చేరువవుతూ గ్రామ సమస్యల పరిష్కారంలో ముందుండాలని ప్రజలు కోరుకుంటున్నారు.



## అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని
# భర్తను హత్య చేయించిన భార్యతండ్రి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గాదె అంజయ్య (36) అనుమానాస్పద మృతి కేసును పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడనే కారణంతో అంజయ్య తండ్రి గాదె లచ్చయ్య (63), భార్య గాదె శిరీష కలిసి సుపారీ ఇచ్చి అతడిని హత్య చేయించినట్లు విచారణలో తేలింది. ఈ కేసులో ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.పోలీసుల వివరాల ప్రకారం, 2019లో విదేశాల నుంచి తిరిగివచ్చిన అంజయ్య తండ్రి%-%భార్యల మధ్య అక్రమ సంబంధాన్ని గుర్తించి వారిని మందలించాడు. దీంతో అంజయ్యను అడ్డుగా భావించిన వారు గ్రామానికి చెందిన కొలిపాక రవి ద్వారా సుపారీ గ్యాంగ్‌ను సంప్రదించి రూ.3 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. పథకం ప్రకారం ఈ నెల 2న మద్యం మత్తులోకి తీసుకెళ్లి ఉప్పరపల్లి కోటేశ్వర్, మహమ్మద్ అబ్రార్‌లు అంజయ్యను హతమార్చి, మృతదేహాన్ని డీ%-%8 కెనాల్‌లో పడేశారు.డిసెంబర్ 5న కాలువలో శవం లభించడంతో కేసును నమోదు చేసిన పోలీసులు లోతైన విచారణ చేపట్టగా అసలు నేరం వెలుగులోకి వచ్చింది. అరెస్టయిన నిందితులలో గాదె లచ్చయ్య %-% మృతుడి తండ్రి,గాదె శిరీష %-% మృతుడి భార్య,ఉప్పరపల్లి కోటేశ్వరర్,.మహమ్మద్ అబ్రార్,. కొలిపాక రవిలు ఉన్నారు.నిందితుల నుండి నేరానికి ఉపయోగించిన ఫోన్లు, బైక్, రూ.40,000 నగదు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును ఛేదించిన పోలీస్ అధికారులను ఉన్నతాధికారులు అభినందించారు



## కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్ ఉప సర్పంచ్

**సూర్య తంగళ్ళపల్లి**

తంగళ్ళపల్లి మండలం నరసింహులపల్లి గ్రామ సర్పంచ్ చెక్కపల్లి శరణ్య, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లోని కెకె కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.రేవంత్ రెడ్డి ప్రజా పాలనపై నమ్మకంతో గ్రామాలు అభివృద్ధి జరుగుతాయని,కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అని తెలిపారు.పార్టీలో చేరిన వారు చెక్కపల్లి లింగారెడ్డి,వేల్పుల శరత్, కళ్లేపల్లి రమేష్,శరత్ ఉన్నారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ, నాయకులు శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం యాదవ్, పొన్నాల పరుశురాం, శ్రీరామ్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ ధ్యాన దినోత్సవం

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రపంచ ధ్యాన దినోత్సవంను పురస్కరించుకొని స్థానిక సిరిసిల్ల కళాశాల మైదానంలో వాకర్స్,పుర ప్రముఖులకు యోగపై అవగాహనను,ధ్యానంవల్ల కలిగే ఆరోగ్యము,ఆనందము,ఆయుషును ఎలా పొందవచ్చునో ఆయుష్ సిరిసిల్ల యునాని డిస్పెన్సరీ యోగా శిక్షకులు బొల్లాజీ శ్రీనివాస్, తిప్పర వేణి స్వప్నలు వివరిస్తూ వారితో ధ్యానము నిర్వహించారు.అదేవిధంగా సిరిసిల్ల ఆయుష్ డిస్పెన్సరీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి ధ్యానం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ ధ్యానం చేయించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా డిపిఎం తిరుపతి,పుర ప్రముఖులు,క్రీడాకారులు, యువకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

## - అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలి
## - ది పల్లిమక్తలో అంబేద్కర్ భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, కోనరావుపేట**

అన్ని వర్గాల అభ్యున్నతే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. కోనరావుపేట మండలం పల్లిమక్తలో నూతనంగా నిర్మించిన అంబేద్కర్ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అంబేద్కర్ భవన ప్రారంభోత్సవం సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అంబేద్కర్ ఆలోచన విధానం ముందుకు తీసుకోపోవాలని విప్ సూచించారు. బోధించు సమీకరించు పోరాడు అంటూ అంబేద్కర్ సమాజంలో జరుగుతున్న వాటి పై ప్రజలకు అవగాహన కల్పించారని తెలిపారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రజల కోసం రాజ్యాంగం రాసారని పేర్కొన్నారు. కోనరావుపేట మండలాన్ని అన్ని రంగాల్లో



అభివృద్ధి చేస్తామని తెలిపారు. మల్కపేట రిజర్వాయర్ మెయిన్ కెనాల్ ద్వారా ఎల్లారెడ్డిపేట నియోజకవర్గంలో సాగు నీరు అందించడం జరిగిందని తెలిపారు. ఎడమ కాల్వ ద్వారా మారుపాక వరకు సాగునీరు పంపిణీ చేయడం జరిగిందని, రానున్న వేసవి కాలం దృష్ట్యా ప్రాజెక్టులో నీటిని నిల్వ చేసుకోవడం జరిగిందన్నారు. కోనరావుపేట మండల పరిధిలో నాగారం, మంగళపల్లి గ్రామాలకు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. నూతన బ్రిడ్జిల నిర్మాణం చేపడుతామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సంక్షేమం ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. గ్రామాల్లో పేద ప్రజలకు పక్క ఇల్లు ఉండాలని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జిన్న అనూష, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మోకనపల్లి శ్రీధర్, మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయిని ప్రభాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ అసంపల్లి శ్రీనివాస్, నాయకులు బండ నర్సయ్య, గోట్టే రుక్మిణి, గ్రామ పంచాయతీ పాలకవర్గం, అంబేద్కర్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో సండేస్ ఆన్ సైకిల్ ప్రోగ్రాం

**సూర్య, సిరిసిల్ల టౌన్**



రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు ఫిట్ ఇండియా మిషన్‌లో భాగంగా ఆదివారం రోజున సండేస్ ఆన్ సైకిల్ ప్రోగ్రామ్‌ను సిరిసిల్ల మినీ స్టేడియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ.రాందాస్ పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. సండేస్ ఆన్ సైకిల్ ప్రోగ్రామ్ మినీ స్టేడియం నుండి రాజీవ్ నగర్ బైపాస్ రోడ్డు వరకు తిరిగి మినీ స్టేడియం వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా సెంటర్‌కు సంబంధించిన కోచులు, కబడ్డీ బాయ్స్, మినీ స్టేడియం సిబ్బంది పాల్గొన్నారు.




## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసిన బిజెపి నాయకులు

**సూర్య, బోయినపల్లి**



మండలం తడగొండ గ్రామానికి చెందిన బిజెపి నాయకులు ఆదివారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ని మర్యాద పూర్వకంగా కలిసినారు. ఇటీవల జరిగిన స్థానికఎన్నికలపై వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మినుకుల శ్రీనివాస్, గుడి రవీందర్ రెడ్డి, కట్ట విజయ్, ఎడపల్లి శ్రీను, సింగరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 711 కేసుల పరిష్కారం

**సూర్య, వేములవాడ**

వేములవాడ కోర్టులో ఆదివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఇందులో భాగంగా క్రిమినల్ కేసులు 707, సివిల్ కేసులు 4 మొత్తం 711 కేసులను పరిష్కరించినట్లు కోర్టు వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి.

## పిల్లల వైద్య శిబిరానికి భారీ స్పందన

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండలం నాగారంలో శిరీష మల్టీ స్పెషలిస్ట్ హాస్పిటల్ సిరిసిల్ల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పిల్లల వైద్య శిబిరానికి గ్రామ ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రమేష్ నేతృత్వంలో నిర్వహించిన ఈ శిబిరంలో చిన్నపిల్లలకు సంబంధించిన వివిధ ఆరోగ్య సమస్యలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే శిశు సంరక్షణలో తల్లిపాల ప్రాధాన్యత, పోషకాహారం, వ్యాధుల నివారణ, పరిశుభ్రతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గ్రామ నూతన పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పాల నాగభూషణం, వార్డు సభ్యులు, జర్నలిస్టు దుంపేట నాగరాజు, అడ్వకేట్ కీసరి శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల వెలమ సంక్షేమ మండలిని అప్రదిష్టపాలు చేస్తున్నారు

**- చీటి ఉమేష్ రావు**

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల వెలమ సంక్షేమ మండలిని భ్రష్టు పట్టించేందుకే సెస్ అధ్యక్షుడు చిక్కాల రామారావు ప్రయత్నాలు చేస్తున్నాడని వెలమ సంక్షేమ మండలి సభ్యుడు చీటి ఉమేష్ రావు ఆరోపించారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చీటీ ఉమేష్ రావు మాట్లాడుతూ సిరిసిల్ల వెలమ సంక్షేమ మండలికి జరుగుతున్న ఎన్నికల్లో ఏకపక్షంగా తన వర్గం వారిని ఏకగ్రీవం చేసుకోవడానికి చిక్కాల రామారావు కృషి చేస్తున్నాడని ఆరోపించారు. 2800 సభ్యత్వం కలిగిన సంఘ సభ్యుల అభిప్రాయం తీసుకొని ఏకగ్రీవాలకు ప్రయత్నించాలే తప్ప అడ్డదారిన ఏకగ్రీవం చేసుకోవడం సరికాదన్నారు. న్యాయ పరంగా అనేక సమస్యలు ఎదురవుతాయని తిరిగి వెంటనే నోటిఫికేషన్ వేసి ఎన్నికలు నిర్వహించాల ని చీటి ఉమేష్ రావు డిమాండ్ చేశారు.

## ధ్యానంతో మానసిక ఒత్తిడి నుండి విముక్తి

**- యోగ శిక్షకులు ఎలిగేటి కృష్ణ**
**- ఘనంగా అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం రోజున అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని ఆయుష్ ఆరోగ్యం మందిర్-పతాంజలి యోగ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ శిక్షకులు ఎలిగేటి కృష్ణ మాట్లాడుతూ ధ్యానం వల్ల మానసిక శారీరక శాంతి నెలకొంటుందని, శీతాకాల అయనాంతం కాబట్టి ఇది అంతర్గత ప్రవర్తనకు చీకటి నుండి వెలుగులోకి మారడానికి ఒక ప్రతిగా అని, భావోద్వేగా స్థిరత్వం స్వీయ అవగాహన పెంపొందించడం వంటివి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి తోడ్పడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యోగా సాధకులు పంపరి దేవయ్య, పంపరి నాగరాజు, నరసింహ చారి, రవీందర్, అశోక్, రఘు, మల్లికార్జున్, లింగాల సుదర్శన్, తిరుపతి, వేదశ్రీ, దివ్యశ్రీ, ఆద్య శ్రీ, కౌశిక, కృతిక్, తదితరులు సాధకులు పాల్గొన్నారు.

## జిపి ఎన్నికల్లో గెలిచిన ప్రజా ప్రతినిధులకు బిజెపి సన్మానం

**- ఇదే స్ఫూర్తితో ముందుకెళ్లాలి - బిజెపి మండల అధ్యక్షుడు కోడే రమేష్**

**సూర్య, గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్‌లో మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బిజెపి సర్పంచులు ఉపసర్పంచ్‌లు వార్డు మెంబర్లు పోటీ చేసిన అభ్యర్థులను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఇన్చార్జి ఆడపు రవీందర్ హాజరై మాట్లాడారు. ప్రజల్లో ఉంటూ పార్టీని బలోపేతం చేసిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలి పారు. కోడె రమేష్ మాట్లాడుతూ..ఇదే స్ఫూర్తితో రానున్న ఎంపీటీసీ జెడ్పి టిసి ఎన్నికలను కలిసికట్టుగా పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్తఫా నగర్ సర్పంచ్ బండ సుకన్య, నాగం పేట సర్పంచ్ రాజిరెడ్డి, పొన్నాలపల్లి సర్పంచ్ పొన్నాల మహేష్ కొత్తపల్లి ఉపసర్పంచ్ బినమేని ప్రియాంక మండల ప్రధాన కార్యదర్శిలు తోట్ల మల్లేష్ యాదవ్, విగ్నేష్ గౌడ్, నాయకులు పత్తి స్వామి కృష్ణకాంత్ యాదవ్, శ్రావణ్ యాదవ్, రాజిరెడ్డి కిషన్ రావు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన విద్యుత్ ట్రాన్స్ఫారం ప్రారంభోత్సవం

**సూర్య, ముస్తాబాద్**



63కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో గ్రామంలోని పంట పొలాలల్లో విద్యుత్ సమస్య తీరుతుందని చిప్పలపెల్లి సర్పంచ్ మాశెట్టి లక్ష్మణ్ పేర్కొన్నారు. చిప్పలపల్లి గ్రామ పల్లె శివారులో కొత్తగా ఏర్పాటు చేసిన 63 కేవీ ట్రాన్స్‌పార్మర్‌ను నూతన సర్పంచ్, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజి రెడ్డి చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, నూతన సర్పంచ్ మాశెట్టి లక్ష్మణ్, ఉపసర్పంచ్ గాడిచర్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పడిగే సవిత ఆంజనేయులు మాజీ సర్పంచ్ జ్యోతి ఎల్లం సహకార సంఘం డైరెక్టర్ గాడిచర్ల రామచంద్రము, సీనియర్ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి

**సూర్య, బోయినపల్లి**




ఇటీవల రెండవ సాధారణ సర్పంచ్ ఎన్నికలు జరగగా బోయినపల్లి మండల నూతన సర్పంచులు మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా బీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బోయినపల్లి సర్పంచ్ నల్లమోహన్, తడగొండ సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కౌడగానీ వెంకటేష్, సహాయ కార్యదర్శిగా కట్ట గోవర్ధన్, కోశా ధికారి జంగం అంజయ్య, కార్యవర్గ సభ్యులుగా కొప్పుల లావణ్య, సుద్దాల మధు, ఇల్లందుల రాజేశం, చింతలపల్లి కవిత, ఇరువాలా సంధ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# నిరుపేదలకు వరంగా మారిన ఉపాధి హామీ పథకం పేరు మార్చడం సరికాదు

## - మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

నిరుపేదలకు వరంగా మారిన ఉపాధి హామీ పథకం పేరు మార్చడం సరి కాదని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం పై నిరసన వ్యక్తం చేస్తూ ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకొని, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, తహసిల్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా గ్రామీణ నిరుపేదలకు ఉపాధి కల్పించేందుకు యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టిందన్నారు. మహాత్మ గాంధీ



పేరుతో ఉపాధి హామీ పథకం అమలు చేస్తే, పేద ప్రజల గుండెల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందని, ఉపాధి హామీ పథకం నీరు గార్చాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధుల కేటాయింపు నిబంధనలతో ఉపాధి హామీ పథకం లక్ష్యం నీరుగారుతుందన్నారు. శ్రీరాముడు ప్రజలందరికీ ఆరాధ్య దైవం, ఆదర్శమూర్తి అని, శ్రీరాముడి పేరును రాజకీయాలకు మూడివేయడం సరి కాదు అని హితవు పలికారు. మహాత్మ గాంధీ చివరి శ్వాసలో కూడా హే రామ్ అన్నారని గుర్తు చేశారు. కలియుగంలో శ్రీరాముడి భక్తుడు అయిన మహాత్మ గాంధీ పేరును తొలగించడం ఏమిటి అని ప్రశ్నించారు. మహాత్మ గాంధీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి అని డిమాండ్ చేశారు. డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య మాట్లాడుతూ మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 22 ఏళ్లుగా గ్రామీణ పేద ప్రజల గుండెల్లో నిలిచి పోయింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల పేర్లను మార్చడంతో పాటు గాంధీ పేరును తుడిచి పెట్టేందుకు మోదీ కుట్ర పన్నారు.తక్షణమే ఉపాధి హామీ పేరు పథకాన్ని మార్పు బిల్లు ఉపసంహరించుకోవాలి అని డిమాండ్ చేశారు.

# వయోవృద్ధులకు ఆయుష్మాన్‌భవ

## - ఏబీ-పీఎంజేఏవైతో 70 ఏళ్లు పై బడిన వారికి ప్రయోజనం
## - ఉమ్మడి జిల్లాలో 2 లక్షల మందికి పైగా లబ్దిదారులు



**సూర్య జగిత్యాల ప్రతినిధి**

కేంద్ర ప్రభుత్వం 70 ఏళ్లపై బడిన వయోవృద్ధులకు పేద,దనిక అనే తేడా లేకుండా వైద్యం కోసం ప్రత్యేక భీమా సౌకర్యం కల్పిస్తోంది. ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి ఇన్ ఆరోగ్య యోజన (ఏబీ-పీఎం జే ఏవై) కింద గత 2024 అక్టోబర్ 30 నుంచి అవకాశం కల్పించింది.కానీ సరైన ప్రచారం కరువై ఈ అవకాశంను వేలాది మంది వయోవృద్ధులు కోల్పోవుచున్నారు. ఈ ప్రత్యేక భీమా వివరాలు ఇలా ఉన్నాయి. ఆధార్ కార్డు ప్రకారం 70 ఏళ్ళు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వారి ఎవరైనా ఈ పథకంనకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. పీఎంజేఏవై పథకంలో లబ్ది పొందడానికి పీఎం జేఏవై పోర్టల్ లేదా ఆయుష్మాన్ యాప్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. పీఎంజేఏవై పోర్టల్‌లో పీఎం జే వైజీవో ఇన్ లాగిన్ అయ్యి 70 ప్లస్ టాబ్‌పై క్లిక్ చేయాలి. దాంతో బెనిఫిషియరీ ఎన్ హెచ్ ఏ జీ వో.వి.ఇన్ అనే వెబ్ సైట్‌కి రీ డైరెక్ట్ అవుతారు. అక్కడ క్యాప్చ.మొబైల్ నెంబర్.ఓ టి పి ఎంటర్ చేయాలి.తర్వాత కే.వై.సి.కోసం వివరాలు నమోదు చేసి ఆమోదం కోసం చూడాలి. ఆయుష్మాన్ కార్డు సిద్దమైన తర్వాత అధికారిక ఆమోదం లభించిన వెంటనే. భీమా కార్డు డౌన్లోడ్ చేసుకోవచ్చు.

**- ఇవీ ఉపయోగాలు**

అర్హులైన సీనియర్ సిటీజెన్లు అందరికీ ఈ పథకం వర్తిస్తుంది.ఏ బీ-పి.ఎం.జే ఏవై,రాజీవ్ ,ఆరోగ్యశ్రీ పథకమ్ కింద గుర్తించిన ప్రభుత్వ,ప్రైవేటు ఆసుపత్రుల్లో 1835 రకాల వ్యాధులకు ఉచితంగా చికిత్సలు పొందవచ్చు. లబ్ధిదారులు నమోదు చేసుకున్న మొదటి రోజు నుంచే చికిత్సని యాక్సెస్ చేయడం ప్రారంభిం చవచ్చు. ఏదయినా వ్యాధి లేదా చికిత్స కోసం వేచి ఉండే కాలం ఉండదు.కాబట్టి కవరేజ్ వెంటనే ప్రారంభమవతుంది.

**- అందరికీ వైద్యం అందేలా చూడాలి**

**హరి అశోక్ కుమార్, జిల్లా అధ్యక్షుడు,**

**తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం గురించి సంబంధించిన అధికారులు విస్తృతంగా ప్రచారం చేయాలి.70 ఏళ్ళు పై బడిన సీనియర్ సిటీజెన్లు అందరికీ సత్వర వైద్యం అందేలా ఆరోగ్యశ్రీ అధికారులు చూడాలి. ఈ పథకం కింద గుర్తించిన ఆసుపత్రుల జాబితాను అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రదర్శించాలి.

# బిజెపి పార్టీలో చేరిన దుంపేట సర్పంచ్ మల్యాల రమేష్

**సూర్య - కథలాపూర్**



మండలంలోని దుంపేట బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపిటిసి, ప్రస్తుత నూతన సర్పంచి మల్యాల మారుతి కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆద్వర్యంలో ఆదివారం బిజెపి పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి సర్పంచ్ రమేష్, ఉప సర్పంచ్ యాటకర్ల నర్సయ్యలను పార్టీ కండువా కప్పి పార్టలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం,రాబోవు జెడ్పిటీసీ,ఎంపిటిసి ఎన్నికలలో అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మో ర్చ జిల్లా అధ్యక్షుడు కొడిపల్లి గోపాల్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాచమడుగు వెంకటేశ్వర్ రావు, బిజెపి పార్టీ మండల మల్యాల మారుతి, అధ్యక్షుడు నరెడ్ల రవీందర్ రెడ్డి, మల్లయ్య, దండిక లింగం, చెన్నమనేని రాజేందర్, గాంధారి శ్రీనివాస్, నూకల అజయ్,ఆకుల శ్రీకాంత్, చంద్రశేఖర్, దొప్పల సతీష్, యాటకార్ల నవీన్,వంశీ, రాజు,సుద్దాల పవన్,ఔట్ల సాగర్,దుబ్బాక అజయ్, అవినాష్, రంజిత్, శివసేన, హిందూ యువసేన సభ్యులు, బీజేపీ నాయకులు తదితరులు అన్నారు.

# అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మహాగ్రంధం

**సూర్య, గొల్లపల్లి**



అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మహాగ్రంథమని సర్పంచ్ నీరజ అన్నారు.జగిత్యాల జిల్లాలోని గొల్ల పెల్లి మండల కేంద్రంలో సామాజిక సేవ కార్యకర్త గంగాధర మధుసూదన్, సిరికొండ తిరుపతి ఆధ్వర్యంలో గౌరవ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మరణ కార్యక్రమాన్ని ప్రతి ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా నూతనగా ఎన్నికైన గొల్లపెల్లి సర్పంచ్, నల్ల నీరజ సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్ గురుజల బుచ్చిరెడ్డి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళిలు అర్పించారు.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ నల్ల నీరజ, సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్ గురజాల బుచ్చిరెడ్డి, కార్యవర్గ సభ్యులకు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతనగా ఎన్నికైన సర్పంచ్ నీరజ,సతీష్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గొప్ప వ్యక్తి అంటే మానవాళికి నిస్వార్థంగా సామాజిక మార్పు కోసం కృషి మహనీయుడు, న్యాయం సమాజ శ్రేయస్సు కృషి చేయడం జరిగిందన్నారు. మనమందరం మహనీయుడు అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగని గౌరవిస్తూ ముందుకు సాగుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచ్, నల్ల నీరజ,సతీష్ రెడ్డి,ఉప సర్పంచ్ గురుజల బుచ్చిరెడ్డి,కార్యవర్గ వార్డు సభ్యులు,జిల్లా వికలాంగుల సంఘం ఉపాధ్యక్షులు తాండ్ర రాజయ్య,నక్క విజయ్,చిర్ర దిలీప్ నాయవాది,బాంబ్ షేప్ జిల్లా అధ్యక్షుడు రేవల్ల రవీందర్, శాలివాహన కుమ్మరి సంఘం అధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్,వేల్పుల రాజేష్, సిరికొండ తిరుపతి,అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

# చొప్పదండి ఎమ్మెల్యేను కలిసిన డీఎంహెచ్ఓ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఇటీవల జగిత్యాల జిల్లా నూతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఆకుల శ్రీనివాస్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కరీంనగర్లో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ప్రత్యేక పల్లకి సేవ

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని చింతకుంట సమీపంలో గల శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఆదివారం స్వామివారి ప్రత్యేక పల్లకి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ముడుపు సమర్పణ ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, భారతాల రాజ సాగర్, వడ్లగట్ట గోపి –స్వాతి,పెద్ది శ్రీనివాస్,వేముల రాజేష్, బీరెల్లి సత్యనారాయణ, సుధాకర్, ఎలిమిళ్ల సత్యనారాయణ, గుండ శ్రీనివాస్, రఘు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పోటీ తత్వంతో గ్రామాల అభివృద్ధి సాధించాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్**

**- జగిత్యాల అర్బన్, రూరల్ సర్పంచులకు ఎమ్మెల్యే అభినందనలు**

**సూర్య జగిత్యాల**



సర్పంచులు అందరూ ఐక్యంగా ఉండి, పోటీతత్వంతో పని చేసి గ్రామాల అభి వృద్ధికి కృషి చేయా లని జగిత్యాల ఎమ్మె ల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు.ఆదివారం జగిత్యాల అర్బన్, రూరల్ మండల సర్పంచుల సంఘం అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా గోడిసెల గంగాధర్ (అంబారిపేట), కట్ట రాజేందర్ (మొర పల్లి)లు ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన సర్పంచులు సమావేశం ఏర్పా టు చేసుకొని ఫోరమ్ సభ్యులను ఎన్నుకున్నారు. జగిత్యాల మండల సర్పం చుల ఫోరమ్ ప్రధాన కార్యదర్శిగా ఏలేటి మోహన్ రెడ్డి (తిమ్మాపూర్),ఉప అధ్యక్షులుగా పద్మ ప్రకాష్ (గొల్లపల్లె), అర్బన్ మండలం ప్రధాన కార్యదర్శిగా సంగేపు మహేష్ (మోతే),దమ్మ రాజవ్వ (హస్నాబాద్) ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.సర్పంచులు అందరూ ఐక్యంగా ఉండి, పోటీతత్వం పని చేసి గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

# 13 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పావని కంటి ఆసుపత్రి, ఆపి,రోటరీ క్లబ్‌ల ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 13 మందికి ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. కార్యక్రమంలో డా.విజయ్, శ్రీనివాస్ రావు, ఆసుపత్రి సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

సోమవారం 22 డిసెంబర్ 2025



# ముత్తారం ఎంపిడిఓ జి.లలిత సస్పెన్షన్

## - కమాన్ పూర్ ఎంపీడీవోగా పని చేస్తున్న సమయంలో అవకతవకలు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**



ముత్తారం ఎంపిడిఓ, ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా గ్రామీణాభివృద్ధి అథారిటీలో ఏ.పీ.డీ గా డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్న గంగాల లలిత ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉత్తర్వులు జారీ చేశారు. కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా గతంలో పనిచేసిన ఎం.తిరుపతి అవినీతి కారణంగా సర్వీస్ నుంచి తొలగించడం జరిగింది. ఎం తిరుపతి విచారణ సమయంలో అప్పటి కమాన్ పూర్ ఎంపీడీఓ గా విధులు నిర్వహించిన జి.లలిత కి అవినీతి డబ్బులు వాటా పంపినట్లు మాజీ పంచాయతీ కార్యదర్శి ఎం.తిరుపతి వాంగ్మూలం, ఫోన్ పే స్క్రీన్ షాట్స్ సమర్పించారని కలెక్టర్ పేర్కొన్నారు. పిడి హౌసింగ్ జే. రాజేశ్వర్ ఆధ్వర్యంలో విచారణ నిర్వహించి రిపోర్ట్ అందించాల్సిందిగా ఆదేశించడం జరిగిందని, ఎం.తిరుపతి వాంగ్మూలం సంబంధించి జి.లలిత ఎంపీడీవో పై చేసిన ఆరోపణలకు ఆధారాలు లభించాయని, పీడీ హౌసింగ్ చేపట్టిన విచారణకు ఎంపీడీవో జి.లలిత నుంచి సహకారం లభించలేదని రిపోర్ట్ సమర్పించినట్లు కలెక్టర్ తెలిపారు. పిడి హౌసింగ్ అందించిన రిపోర్ట్ అందుబాటులో ఉన్న సాక్షాల పరిశీలన మేరకు ముత్తారం ఎంపిడిఓ, ప్రస్తుతం పెద్దపల్లి జిల్లా గ్రామీణాభివృద్ధి అథారిటీలో ఏ.పీ.డీ గా డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్న జి.లలిత ను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసి, సస్పెన్షన్ సమయంలో హెడ్ క్వార్టర్ వదిలి వెళ్ళడానికి వీలు లేదని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఐదు తరాల బంధువులు ఒకే వేదికపై

**- కనీవిని ఎరుగని అనుబంధం**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పబ్బా రాజేశ్వరమ్మ నారాయణ వంశీకులు రాకెట్ (వంశవృక్షం) కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన పబ్బ సత్యనారాయణ అరుణ, కీర్తిశేషులు రామకాంతం సతీమణి సుశీల కొడుకులు కోడండ్లు అల్లుండ్లు కూతుళ్లు మన్మలో మనుమరాలు మునిమన్మలు మునిమనుమరాలు కరీంనగర్లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ సముదాయంలో ఆదివారం ఒకే చోట తమ జ్ఞాపకాలను పంచుకున్నారు.సమన్వయకర్తలుగా పబ్బా వారి బంధువులు నార్ల వెంకన్న కొల్లూరు ఆనందం ఎలుగూరి మారుతి పెద్ది అంజలి 150 మందిని ఒకే చోట ఒకే వేదికపై తీసుకురావడంలో గత ఆరు నెలలుగా చేసిన ప్రయత్నాలు ఫలించి బంధువులందరూ పరిచయాలను నెమరు వేసుకున్నారు. ఈ సాంప్రదాయాన్ని ఇలాగే కొనసాగించాలని బంధుత్వాలను రక్త సంబంధాలను మరచిపోతున్న తరుణంలో ఇలాంటి వేదిక భావితరాలకు మానవ సంబంధాలకు ప్రతీకగా నిలుస్తాయని పలువురు పేర్కొన్నారు. ఈ వేదికలో ఒకే చోట చేరేందుకు రిటైర్డ్ ఉద్యోగులు వివిధ ప్రాంతాల్లో హైదరాబాద్ నాందేడ్ మైసూర్ నాగపూర్ ఇతర రాష్ట్రాల్లో పనిచేస్తున్న సాఫ్ట్వేర్ ఉద్యోగులు ఉపాధ్యాయులు వ్యాపారవేత్తలు వివిధ రంగాల్లో స్థిరపడ్డ వారందరూ తమ ఆత్మీయతను వ్యక్తపరిచారు.

## సుల్తానాబాద్‌లో ఫిట్ ఇండియా సైకిల్ ఆన్ సండే


**సూర్య-సుల్తానాబాద్**



ఖేలో ఇండియా ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణంలో ఫిట్ ఇండియా సైకిల్ ఆన్ సండే కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా క్రీడల అధికారి సురేష్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమిరిశెట్టి తిరుపతి జెండా ఊపి ప్రారంభించారు. 30 మంది విద్యార్థులు 3కే సైకిలింగ్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల్ ఎస్జిఎఫ్ సెక్రెటరీ ప్రణయ్, ఖేలో ఇండియా కోచ్ గెల్లు మధుకర్, పిడి వెంకటేష్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మంద శీను, కొమురవెల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన గూడెపు కిరణ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా జాగృతి నాయకులు, బి.ఆర్.ఎస్ సోషల్ మీడియా నాయకులు గూడెపు కిరణ్ ఆదివారం కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, పందిళ్ళ గ్రామ ఉప సర్పంచ్ దర్ముల రవి, సోషల్ మీడియా వారియర్ బొడ్డుపల్లి సాయి కిరణ్, ఇల్లందుల రాజకుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌కి శివ పార్వతి నగర్ కాలనీవాసుల ఘన సన్మానం

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని అప్పన్నపేట గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన అరె సంతోష్ కుమార్, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు మందర రమాదేవి సత్య నారాయణరెడ్డి లను శివ పార్వతి నగర్ కు చెందిన కాలనీవాసులు శాలువా పూలమాలతో సత్కరించి బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ... శివ పర్వతి నగర్ కాలనీకి సంబంధించిన ప్రతి సమస్య తనకు తెలుసని తను ఈ ఐదు సంవత్సరాలలో కాలని అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుద్దాల స్వప్న, వెంకన్న,12వార్డ్ మెంబెర్ దామ స్వప్న, శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ ఆరె తిరుపతి,శివ పార్వతి నగర్ కాలనీ మాజీ ప్రెసిడెంట్ బోనాల నాగరాజు, శివ పార్వతి నగర్ కాలనీవాసులు దాసరి అరుణ్, బబ్బి, బొడ్డు లక్ష్మి నారాయణ,ఒడ్డి శంకర్,రాయిని రాజేశ్వర్ రావు,తిప్పని మధుకర్,ఆవుల కొమురయ్య,దండ రాజారెడ్డి,ఆకారపు రాజి రెడ్డి,ఐట్ల లక్ష్మణ్, రమేష్,కన్నం రాజమౌలి మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లతో సమ న్యాయం

**- జడ్జి దుర్గం గణేశ్**

**సూర్య-సుల్తానాబాద్**



లోక్ అదాలత్‌లతో ఇరు వర్గాలకు సమ న్యాయం అందుతుందని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో ఆదివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్‌లలో ఇరు పక్షాల అంగీకారంతో రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా పలు క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, భూమి తగాదాలు, చెక్ బౌన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి దాదాపు 300 కేసులు పరిష్కరించారని కోర్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య,ఏజీపీ దూడం ఆంజనేయులు, లోక్ అదాలత్ సభ్యులు మాదూరి ఆంజనేయులు, న్యాయవాదులు గూడెపు దివాకర్ రావు, ఆవుల లక్ష్మీరాజం, పడాల శ్రీరాములు, వొడ్నాల రవీందర్, జోగుల రమేష్, ఆవుల శివకృష్ణ, సామల రాజేంద్ర ప్రసాద్, రుద్రారపు నర్సయ్య, వేముల స్నేహ,మదూరి పృథ్వీ,రాహుల్,కోర్టు సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మంగపేట సర్పంచ్ శ్రీనివాస్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు ప్రజా సేవకు ఆకర్షితులై కాల్వ శ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామ నూతనంగా ఎన్నికైన స్వతంత్ర అభ్యర్థి సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, ఉపసర్పంచ్ గోపాల్ వార్డు సభ్యులు శ్రీనివాస్, రాజులతో పాటు వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే విజయ రమణారావు శివపల్లి గ్రామంలోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన వారికి ఘన సన్మానం

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి సర్పంచ్‌గా 1248 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందిన మేకల రోజారాణి విజయ్ కుమార్, ఉప సర్పంచ్ జంగిలి శేఖర్, రాగినేడు ఉప సర్పంచ్ గుమ్మడి సోనీ విజయ్, కాంగ్రెస్ నాయకుడు సూత్రపు పరమేష్‌లను పలువురు స్నేహితులు ఘనంగా సన్మానించారు. శాలువాలతో సత్కరించి పంచాయితీ ఎన్నికల్లో గెలిచిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేకల విజయ్ మాట్లాడుతూ తనకు 1248 ఓట్ల మెజారిటీతో భారీ విజయాన్ని అందించిన బ్రాహ్మణపల్లి గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలి పారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. తమ గెలుపు సహకరించిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సూత్రపు పరమేష్, కీర్తి రాజయ్య, కాల్వ గట య్య యాదవ్, పుల్లెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి గ్రామాల్లో సర్పంచుల పాలన

## - ఉదయం 10 గంటలకు ప్రమాణస్వీకారం - సమస్యలతో స్వాగతం పలుకుతున్న గ్రామాలు

**సూర్య ఓదెల**

గ్రామపంచాయతీలో సోమవారం నుంచి ప్రత్యేక అధికారుల పాలన ముగిసి సర్పంచుల పాలన ప్రారంభం కానుంది. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లు,ఉప సర్పంచులు,వార్డు మెంబర్ల చేత సోమవారం రోజు ఉదయం 10 గంటలకు ప్రమాణ స్వీకారం నిర్వహించుటకు పంచాయితీ రాజ్ అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రమాణస్వకారం స్వీకరణ అనంతరం అధికారికంగా సర్పంచ్లు బాధ్యతలు స్వీకరించనున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ముగిసిన సర్పంచుల పదవీ కాలం. రెండేళ్లుగా ఎన్నో గ్రహణాలతో వాయిదాలు. మొన్న ముగించిన ఎన్నికలతో ప్రత్యేక అధికా




రుల పాలనకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెరదించింది. మండలంలోని పలు గ్రామాల్లో గెలిచిన నూతన సర్పంచులకు బాధ్యతలతో పాటు సమస్యల సవాళ్లు ఎదురవుతున్నాయి. గత రెండేళ్లుగా సర్పంచ్ ఎవరు లేకపోవడంతో గ్రామాల్లో అనేక సమస్యలు పేరు కుపోయాయి. కొన్ని గ్రామాలలో అయితే గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. కొత్తగా ఎన్నికైన సర్పంచుల రాకతో ఆ సమస్యలన్నీ పరిష్కారమవుతాయని ఆయా గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో సైడ్ డ్రైనేజీ వ్యవస్థ, గ్రామాల్లో రోడ్లపై చెత్త, చెత్తను తొలగించేందుకు సిబ్బంది సహకారం లేకపోవడం, అలాగే గ్రామాల్లో కోతులు, కుక్కల బెడద ప్రధాన సమస్యగా మారింది. గ్రామాల్లో పేరుకు పోయిన సమస్యలకు కొత్త సర్పంచ్‌లు పరిష్కారం చూపుతూ అభివృ ద్ధికి బాటలు వేస్తారని ప్రజలు ఆశిస్తున్నారు. ఈ సవాళ్ల న్నింటిని ఎదుర్కొంటూ గ్రామాభివృద్ధికి ముందడుగు వేయనున్న సర్పంచులకు గ్రామ ప్రజలు సమస్యలతో స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నారు.

## మేడిపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆఫీస్ వెనుక భాగంలో పెద్దపులి పాదముద్రలు

**సూర్య-గోదావరిఖని**



సింగరేణి సంస్థకు చెందిన ఇక్కడి మూసివేసిన మేడిపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ ఆఫీస్ వెనుక భాగంలో పెద్దపులి పాదముద్రలను ఆదివారం ఫారెస్ట్ అధికారులు గుర్తించారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి.సతీష్ కుమార్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జి.కొమురయ్య, సెక్షన్ ఆఫీసర్ సయ్యద్ రహమతుల్లా, ఇతర అధికారులు పులి ఆచూకీ కోసం గాలిస్తుండగా, మేడిపల్లి ప్రాజెక్టు ఆఫీసు వెనుక భాగంలో పెద్దపులి పాదముద్రలను గమనించారు. శనివారం మల్యాలపల్లి నుండి కుందనపల్లి మీదుగా గోలివాడ గ్రామానికి పెద్దపులి వెళ్లినట్లు గుర్తించిన అధికారులు, తాజాగా మేడిపల్లి ఓపెన్ కాస్ట్ పరిసర ప్రాంతాల్లో ఉన్నట్లు గా గుర్తించారు. రామగుండం సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి సమయాల్లో ఎట్టి పరిస్థితుల్లో ఇంటి నుండి బయటకు వెళ్ళవద్దని, ఉదయం సమయాల్లో పొలం పనులకు వెళ్లేవారు ఒంటరిగా కాకుండా గుంపులుగా వెళ్లాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సతీష్ కుమార్ ప్రజలను కోరారు. పెద్దపులికి హాని కలిగే చర్యలకు పాల్పడేవారు శిక్షార్హులు అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలని, పులి కదలికలపై ఏమైనా సమాచారం ఉంటే వెంటనే తమకు గానీ పోలీసులకు గాని సమాచారం అందించాలని సూచించారు.

## మల్లన్నకు వెండి ఊయల బహుకరించిన గుర్రం వంశీ దంపతులు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణానికి చెందిన ఎన్ ఆర్ ఐ దంపతులు గుర్రం వంశీధర్ రెడ్డి, గీత వారికి కూతురు పుట్టిన సందర్భంగా చొప్పదండి శివారులోని మల్లన్నగుట్ట ఆలయానికి వెండి ఊయలను బహుకరించారు. వంశీధర్ రెడ్డితల్లి గుర్రం అరుణ వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం (103.5 గ్రా) 25 వేలు విలువ చేసే ఊయల ను ఆలయ చైర్మన్ సత్తు నర్సయ్య, వైస్ చైర్మన్ కొత్త దామోదర్ రెడ్డి లకు అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ మనుమరాలు పుట్టిన సందర్భంగా మల్లన్న దేవునికి వెండి ఊయల బహుకరించడం పూర్వ జన్మ సుకృతం అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం దీప్తిధర్ రెడ్డి -సునీత, అరువిన్ ఆర్యన్, బీజేపీ మాజీ మండల అధ్యక్షులు గుర్రం రాజేశ్వర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూమిరెడ్డి,సోమ రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## అనారోగ్యంతో పురుగుల మందు త్రాగి వృద్ధుని మృతి

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం గంగారం గ్రామానికి చెందిన పోలు రాజయ్య(74) అనే వృద్ధుడు పక్షపాతంతో పాటు బిపి, షుగర్ వ్యాధితో బాధపడుతూ ఇబ్బంది పడుతుండేవాడని, జీవితం విరక్తి చెంది శనివారం తెల్లవారుజామున పురుగుల మందు త్రాగాడని, గమనించిన కుటుంబ సభ్యులు 108 వాహనం ద్వారా వరంగల్ ఎంజిఎం తరలించే సరికి మృతి చెందాడు. భార్య సరోజన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు.

## నూతన వార్డు సభ్యులకు సన్మానం

**సూర్య, వీణవంక**



ఇటీవల సర్పంచ్ ఎలక్షన్ లో ఎన్నుకోబడ్డ వార్డు సభ్యులను నర్సింగాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, గంగాడి రాజిరెడ్డి, గూటం సమ్మిరెడ్డిలు శాలువాలతో సత్కరించి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గెలుపు, ఓటమిలు సహజమని, అందుచేత ఓడిపోయిన వ్యక్తులు కృంగి పోవద్దని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున ఏమైనా సమస్యలున్నచో తమలను సంప్రదించాలని అన్నారు. రాబోయే రోజుల్లో జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరగబోతున్నాయని, వాటికి ప్రతి ఒక్క కార్యకర్త కలిసికట్టుగా కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చింతల దేవేంద్ర మల్లారెడ్డి, ముద్ధం తిరుపతి, ఉయ్యాల శ్రీకాంత్, కండె జ్యోతి కిషన్, స్వరూప మధుకర్, బుర్ర శ్వేతా సాయి, నాయకులు సురేందర్ రెడ్డి, మడుగురి సమ్మిరెడ్డి, సబ్బని శ్రీనివాస్, సింగిరెడ్డి సమ్మిరెడ్డి, తోడేటి శ్రీనివాస్, సింగిరెడ్డి సురేందర్ రెడ్డి, గురువయ్య, రవి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన నాయకత్వంలో హుజురాబాద్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్దతుదారులు అధిక సంఖ్యలో విజయం సాధించారని, రాబోయే మరిన్ని ఎన్నికలు కూడా గులాబీ జెండా ఎగురుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్ నునుగొండ అంజలి

**- సర్పంచ్ పాలకవర్గ సభ్యులను సన్మానించిన మేడిపల్లి సత్యం**

**సూర్య రామడుగు**



రామడుగు మండలం గోలిరామయ్యపల్లి గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన నునుగొండ అంజలి పాలకవర్గ సభ్యులు చొప్పదండి ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన సర్పంచ్ నునుగొండ అంజలి తో పాటు పాలకవర్గ సభ్యులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ మాజీ మార్కెట్ చైర్మన్ ఉప్పుల అంజన్ ప్రసాద్ మాజి సింగిల్విండో చైర్మన్ మురళి కృష్ణ రెడ్డి ఉప సర్పంచ్ వేల్పుల అరుణ్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## వీణవంక మండలంలో బీజేపీ పార్టీకి భారీ షాక్

**- ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వల్భాపూర్ ఉప సర్పంచ్ విజేందర్**

**- ప్రణవ్ నాయకత్వంలో హుజూరాబాద్ మరింత అభివృద్ధి**

**సూర్య వీణవంక**



వీణవంక మండలంలో బీజేపీ పార్టీకి భారీ షాక్ తగిలింది.ఆ పార్టీ సీనియర్ నాయకుడు వల్భాపూర్ గ్రామ ఉప సర్పంచ్ నామని విజేందర్,50 మంది నాయకులు బీజేపీ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ మేరకు పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటనే అభివృద్ధి అని,ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడి అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని,గ్రామాల్లో సమస్యలు తన దృష్టికి తీసుకొస్తే నిధులు కేటాయింపుతో పాటు,అన్ని విధాల అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో వీణవంక మండల కాంగ్రెస్ నాయకులు,వల్భాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ధ్యానంతో మానసిక ప్రశాంతత

**సూర్య, హుజురాబాద్**

యాంత్రిక యుగంలో గడుపుతున్న నేటి ప్రజలకు ధ్యానంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని పిరమిడ్ యోగ గురువు చింత అనిల్ కుమార్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలో ప్రపంచ ధ్యాన దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన ధ్యానం యొక్క విశిష్టత, ధ్యానం యొక్క అవసరం వివరించారు. ప్రతి ఒక్కరూ మానసిక ప్రశాంతత పొందడానికి ధ్యానం చేయడం అలవాటు చేసుకోవాలని అన్నారు.

**- తుమ్మనపల్లిలో...**

హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో ఆదివారం ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరంలో విద్యార్థులకు ధ్యానం పట్ల అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల మానసిక స్థిరత్వం కోసం ప్రతి ఒక్కరు మెడిటేషన్ అలవాటు చేసుకోవాలని అన్నారు. మెడిటేషన్ తో ప్రతి ఒక్కరు ప్రశాంతత పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సుగుణ, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రభుత్వ పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు.

## చెల్పూర్‌లో ఉచిత వైద్య శిబిరం సక్సెస్

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో ఆదివారం ఇండియన్ అమెరికన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం సక్సెస్ అయ్యింది. ఈ శిబిరంలో అమెరికా డాక్టర్ దామోదర్ ఆధ్వర్యంలో వందలాది మంది ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ నేరెళ్ల దామోదర్ మాట్లాడుతూ తాను జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన వాడినని, అమెరికాలో వైద్య వృత్తిలో కొనసాగుతూ పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ఇండియన్ అమెరికన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశానని అన్నారు. ప్రజలు మారుతున్న కాలానుగుణంగా ఆహార అలవాట్లలో జాగ్రత్తలు తీసుకోవాలని చిన్నపాటి నిర్లక్ష్యంతోనే జబ్బుల బారిన పడుతున్నారని అన్నారు. ఉచిత వైద్య శిబిరాలను స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి, ఉప సర్పంచ్ నేరెళ్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డి, వైద్యులు ఐఎంఏ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ రామ్ కిరణ్, డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మల్లికార్జున్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో... రిపోర్టర్ సాయిశంకర్కు తీవ్ర గాయాలు

**- మెడికవర్ ఆసుపత్రికి తరలింపు...**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ రిపోర్టర్ బండ సాయిశంకర్ గంట క్రితం రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. తన స్వగ్రామమైన జూలపల్లికి వెళున్న క్రమంలో జరిగిన ఈ ప్రమా దంలో రెండు బైకులు ఢీ కొన్నట్లు స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో సాయిశంకర్కు తీవ్ర గాయాలు కాగా, ఘటన స్థలానికి చేరుకున్న స్థానికులు వెంటనే సహా యక చర్యలు చేపట్టారు. కాలు, చెయ్యి తీవ్రం గా గాయపడగా సాయిశంకర్ను అత్యవసర చికిత్స నిమిత్తం కరీంనగర్లోని మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై స్పష్టత రావాల్సి ఉండగా, ఘటనపై పోలీసులు విచారణ ప్రారంభించారు.

## రైతుల ఆర్థిక ప్రగతే లక్ష్యంగా

# కరీంనగర్లో "కిసాన్ గ్రామీణ మేళా"

### - కిసాన్ జాగరణ్ అధ్యక్షులు పి. సుగుణాకర్ రావు
### - ప్రారంభకులుగా హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లాలో రైతులు, మహిళా సంఘాలు, గ్రామీణ ప్రజల ఆర్థికాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని 'కిసాన్ జాగరణ్' ఆధ్వర్యంలో భారీ ఎత్తున "కిసాన్ గ్రామీణ మేళా" నిర్వహిస్తున్నట్లు కిసాన్ జాగరణ్ అధ్యక్షులు పి. సుగుణాకర్ రావు తెలిపారు. ఈ మేళాను హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభిస్తారని వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022, 2023 సంవత్సరాల్లో నిర్వహించిన కిసాన్ గ్రామీణ మేళాలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతుల నుంచి విశేష స్పందన లభించిందని, ఈసారి అంతకుమించిన వినూత్న కార్యక్రమాలతో మేళాను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్లోని హైటెక్స్, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్కు దూర ప్రాంతాల రైతులు వెళ్లలేని పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, రైతు చెంతకే సాంకేతికతను తీసుకెళ్లాలనే ఉద్దేశంతో కరీంనగరు వేదికగా ఎంచుకున్నామని తెలిపారు.వరి సాగుకే పరిమితం కాకుండా పామాయిల్, పాడి పరిశ్రమ, గొర్రెల పెంపకం వంటి ప్రత్యామ్నాయ వ్యవసాయ విధానాల ద్వారా ఎకరాకు కనీసం లక్ష రూపాయల ఆదాయం ఎలా పొందాలనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించనున్నారు. అలాగే ఎస్ఆర్ఎస్పి కెనాల్ పరివాహక ప్రాంతాల్లో నీరు నిలిచిపోయే పొలాల్లో వరి బదులు చేపలు, రొయ్యల (ప్రాన్ ఫార్మింగ్) పెంపకం ద్వారా అధిక లాభాలు సాధించే మార్గాలను వివరిస్తారు.ఎఫ్పీఓల (FPOs) బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, చింతకుంట ఎఫ్పీఓ (రూ.2 కోట్ల టర్నోవర్), కోనరావుపేట ఎఫ్పీఓ (తేనెటీగల పెంపక ప్రాజెక్ట్), బోయినపల్లి ఎఫ్పీఓ సాధిస్తున్న విజయాలను ఆదర్శంగా చూపించి ఇతర రైతులను ప్రోత్స హించనున్నారు. అదేవిధంగా యూరియా బుకింగ్ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త యాప్ వినియోగం, తేనెటీగల పెంపకం, గీత కార్మికుల కోసం ఆధునిక చెట్లు ఎక్కే పరికరాలపై అవగాహన కల్పించనున్నారు.ఈ మేళాలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, ప్రగతిశీల రైతులు పాల్గొని తమ అనుభవాలను పంచుకోనున్నారని, రైతులు,మహిళా సంఘాల సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పి. సుగుణాకర్ రావు కోరారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాలలో "టెర్ర నోవా" ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**



స్థానిక పద్మనగర్లోని పారమిత హెరిటేజ్ సి. బి. యస్. ఈ పాఠశాలలో "టెర్ర నోవా" అనే పేరుతో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ప్రముఖ విద్యావేత్త, పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.టెర్ర నోవా అనే అంశం ఆధారంగా జరిగిన ఈ వార్షికోత్సవంలో విద్యార్థులు తమ అద్భుత ప్రదర్శనలతో అలరించారు.కళ్ళు చెదిరే నృత్యాలు, హృదయ స్పందనలను పెంచే పాటలు, ఆలోచనలను రేకెత్తించే నాటకాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి.ఈ కార్యక్రమంలో భాగంగా మానవ జీవితం మూలాల నుండి ఒక ఉన్నత స్థితి వరకు ఎదిగే దశ ఆధారంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించి విద్య, వ్యవసాయం, రక్షణ రంగాల యొక్క గొప్పతనం గురించి ప్రదర్శింప బడిన నృత్యాలు వార్షికోత్సవ అనుభవాన్ని మరింత శోభాయమానంగా మార్చాయి. ఈ విద్యాసంవత్సరంలో స్కాలర్షిప్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 6 నుండి 9వ తరగతుల విద్యార్థులకు మొదటి బహుమతి 75,000/-, ద్వితీయ బహుమతి 60,000/-, తృతీయ బహుమతి 50,000/-, 4,5 స్థానాలలో నిలిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికి 10,000/- మొత్తం 8,20,000/- రూపాయల నగదు బహుమతులను డా.ఇ.ప్రసాదరావు అందజేశారు మరియు ఈ విద్యాసంవత్సరంలో విద్య, ఇతర కళలలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు మరియు ఉపాధ్యాయులను డా.ఇ.ప్రసాద రావు సన్మాన పత్రాలు మరియు జ్ఞాపికలతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఈ.ప్రసాద్ రావు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో నేటి పోటీ ప్రపంచానికి



అనుగుణంగా కాలంతో పోటీపడుతూ ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని, విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు పారమిత స్కాలర్షిప్ పరీక్ష ను ప్రతీ సంవత్సరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకల విద్యార్థులకు ఒక అద్భుతమైన అనుభవం మాత్రమే కాదు, వారిలోని సృజనాత్మకతను, నైపుణ్యాలను పెంపొందించేలా చేసాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరె క్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద రావు,రాకేశ్ ప్రసాద్,ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంత రావు, ప్రధానోపాద్యాయులు గోపీకృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు,రాము, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రముఖ విద్యావేత్తలు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జాగృతిలో పలువురు నాయకుల చేరిక

**సూర్య కరీంనగర్**

కరీంనగర్లోని జాగృతి కార్యాలయంలో కరీంనగర్ మండల ఇంచార్జ్ జంగ అపర్ణ సాగర్ల ఆధ్వర్యంలో కరీంనగర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కమాగ్రి అంజనేయులు, దాసరి అంజలి, పుల్లురి శ్యామల, కారుపాకల శ్రీలత, బీస లక్ష్మిలు ఈరోజు జాగృతిలో చేరినవారికి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ వారికి జాగృతి కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా జాగృతి ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, చంటి శ్రీనివాస్, అధివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్, బిసి విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్,యువజన నాయకులు హుస్నాబాద్ రాజ్ కుమార్, జిల్లా నాయకులు బసవేణి రాజేందర్ తదితరులు ఉన్నారు.



## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

### - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. రెండో సాధారణ పంచాయతీ ఎన్నికలు-2025లో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు ఈ నెల 22వ తేదీ సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నందున అధికార యంత్రాంగం ఆయా పనులలో నిమగ్నమై ఉంటారని పేర్కొన్నారు. ఈ కారణంగా ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని తెలిపారు.

## రేషన్ కార్డులకు eKYC తప్పనిసరి

### - జిల్లా పౌర సరఫరా అధికారి

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ జిల్లాలో మొత్తం 3,17,748 రేషన్ కార్డులు ఉండగా, వాటిలో 9,45,665 మంది సభ్యులు ఉన్నారని జిల్లా పౌర సరఫరా అధికారి తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 71.86 శాతం మాత్రమే eKYC పూర్తి అయ్యిందన్నారు.రేషన్ కార్డు ఇంటి యజమాని మాత్రమే కాకుండా, కార్డులో నమోదైన ప్రతి సభ్యుడు తమకు కేటాయించిన రేషన్ దుకాణానికి లేదా సమీపంలోని రేషన్ షాప్కు వెళ్లి ఈ-పాస్ మిషన్ ద్వారా eKYC చేయించుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియ పూర్తిగా ఉచితం అని స్పష్టం చేశారు.ప్రభుత్వ పథకాలు నిరంతరంగా పొందేందుకు 100 శాతం eKYC పూర్తి చేయడానికి రేషన్ కార్డుదారులందరూ సహకరించాలని జిల్లా పౌర సరఫరా అధికారి కోరారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామంలోని గోపాల్ పూర్ x రోడ్ దగ్గరలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మిట్టపల్లి రత్నా(59) అనే మహిళ మృతి చెందింది.తేదీ 20.12.2025 రోజున మహిళ నడుచుకుంటూ వెళుచుండగా గుర్తు తెలియని వాహనం అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి ఢీకొట్టగా బలమైన గాయాలు తగులగా అట్టి మహిళను చల్మెడ హాస్పిటల్ నందు అడ్మిట్ చేయగా చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మరణించినది. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

## ప్రైవేట్ ఆసుపత్రులు, మెడికల్ మాఫియా ప్రజల ప్రాణాలతో చెలగాటం

### - సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లాలో కొందరు ప్రైవేట్ ఆసుపత్రులు, మెడికల్ మాఫియా ధనార్జన లక్ష్యంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఆరోపించారు. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు వచ్చే రోగులను ఆసరాగా చేసుకుని అనవసర పరీక్షలు నిర్వహిస్తూ అధిక బిల్లులు వసూలు చేస్తున్నారని అన్నారు.ఇన్పేషెంట్లకు ఎంఎన్సీ కంపెనీల మందులు వాడాల్సిన చోట లోకల్గా తయారైన నాసిరకం మందులు ఉపయోగించి, ఒక్కో ఆసుపత్రి ఒక్కో ధరను నిర్ణయించి ప్రజలను దోచుకుంటున్నారని విమర్శించారు. దీనిపై పర్యవేక్షణ చేయాల్సిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, డ్రగ్ ఇన్స్పెక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రైవేట్ ఆసుపత్రుల అరాచకాలకు అడ్డుకట్ట వేయాలని, లేకపోతే నాసిరకం మందులతో వైద్యం అందిస్తున్న ఆసుపత్రుల ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని పంజాల శ్రీనివాస్ హెచ్చరించారు.

## కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి నాలుగు జిల్లాల ఓపెన్ వీకెండ్ ఫ్రెండ్లీ కప్ క్రికెట్ టోర్నమెంట్ 2025

**సూర్య గంగాధర**




గత 50 రోజుల నుండి జరిగిన టోర్నమెంట్లో భాగంగా ఈ రోజు ఫైనల్స్ విక్రమ్ వైల్డ్ ఫైర్స్ గంగాధర క్రికెట్ అసోసియేషన్ మరియు కరీంనగర్ క్రికెట్ క్లబ్ మధ్య ఫైనల్ మ్యాచ్కి టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని మ్యాచ్ ప్రారంభించారు.టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న కరీంనగర్ క్రికెట్ క్లబ్ మొదట బ్యాటింగ్ చేసిన విక్రమ్ వైల్డ్ ఫైర్స్ గంగాధర 20 ఓవర్లలో 160 పరుగులు చేయగా రెండోవ బ్యాటింగ్ చేసిన.కరీంనగర్ క్రికెట్ క్లబ్ 12.2 ఓవర్లలో 161 పరుగులు సాధించిన కరీంనగర్ జట్టు విజయం సాధించింది మొదటి బహుమతి 44444 రూపాయలు, రెండవ బహుమతి 22222 రూపాయలు,మరియు మూడోవ బహుమతి రాయల్ వేములవాడ నాల్గోవ బహుమతి సూఫ క్రికెట్ క్లబ్ వీరికి బహుమతులు అందజేసిన ముఖ్య నాయకులు.మధురానగర్ సర్పంచ్ వేముల భాస్కర్,గంగాధర సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న,ఉప్పరామాల్యల సర్పంచ్ ముద్దం నగేష్ ఉపసర్పంచ్లు గాలిపల్లి శ్రీనివాస్,ప్రభాకర్, వార్డు మెబర్స్ ప్రణయ్, విక్రమ్ వైల్డ్ ఫైర్స్ ఓనర్ విక్రమ్,ప్రశాంత్ రెడ్డి ఎడ్ల అనిల్,శ్రీహరి,మిట్ట నర్సయ్య, పిట్టల ప్రశాంత్,ముద్దం అనిల్,గంట అనిల్,శ్రీకాంత్,బాచి,విజయ్ వివేక్ కట్ల శ్రీనువాస్,ఉప్పి,మరియు క్రీడాకారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

### జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించడం


# చరిత్రను, ఆయన త్యాగాలను మరుగునపెట్టే కుట్ర

**- మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు - మహాత్మా గాంధీ విగ్రహం సాక్షిగా భారీ నిరసన కార్యక్రమం**

**సూర్య కరీంనగర్**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నాలను తీవ్రంగా నిరసిస్తూ ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మరియు కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలోని కారానా గడ్డ గాంధీ చౌక్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహం సాక్షిగా భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ పీసీసీ అధ్యక్షులు వి. హనుమంతరావు, చొప్పదండి ఎమ్మెల్యే మరియు డీసీసీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేదలకు ఉపాధి కల్పించ దంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, కుంటల అభివృద్ధి, వ్యవసాయానికి మేలు చేసే విధంగా యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ ఉపాధి హామీ పథకం దేశంలో కోట్లాది కుటుంబాలకు జీవనాధారంగా మారిందని తెలిపారు. అలాంటి ప్రజాహిత పథకం పేరు నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం గాంధీ చరిత్రను, ఆయన త్యాగాలను మరుగునపెట్టే కుట్రగా అభివర్ణించారు. బీజేపీ ఎంత ప్రయత్నించినా ప్రజల మనసుల్లో నుంచి గాంధీని తొలగించలేరని స్పష్టం చేశారు. మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు మాట్లాడుతూ, స్వాతంత్ర ఉద్యమానికి నాయకత్వం వహించి దేశానికి స్వేచ్ఛను తీసుకొచ్చిన మహాత్మా గాంధీని అవమానించే ప్రయత్నాలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని విమర్శించారు. సోనియా గాంధీ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం పేదల ఆకలి తీర్చేందుకు ఈ చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు. డీసీసీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామసభల్లో తీర్మానాలు చేసి మహాత్మా గాంధీ పేరుతోనే ఈ పథకం కొనసాగాలని ప్రభుత్వానికి పంపాలని పిలుపునిచ్చారు. మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, ఉపాధి హామీ పనికి వెళ్లే కూలీలు గర్వంగా 'గాంధీ పనికి వెళ్తున్నాం' అని చెప్పుకునే పరిస్థితిని సృష్టించిన మహానేతను ప్రజల నుంచి దూరం చేయడం అసాధ్యమన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్లు మాట్లాడుతూ, ప్రజలకు మేలు చేసే పథకాలను నిర్వీర్యం చేయాలనే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఎదుర్కొంటుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, నగర స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్మా గాంధీ పేరుతోనే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కొనసాగాలంటూ నినాదాలు చేశారు.






## సమస్యల వలయంలో...

# మహాత్మానగర్ గ్రామపంచాయతీ

**- గాడిలోకి తెచ్చే సవాల్గా మారిన మౌలిక వసతులు**

**- నూతన పాలకవర్గానికి స్వాగతం పలుకుతున్న సమస్యలు**

**- గ్రామపంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్**

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం పరిధిలోని మహాత్మా నగర్ గ్రామపంచాయతీ అనేక మౌలిక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పరిధిలో ఉన్న గ్రామపంచాయతీ అయినప్పటికీ, గ్రామంలో అభివృద్ధి కనిపించక పోవడం ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తోంది. తాజాగా ఎన్నికైన నూతన పాలకవర్గానికి ఈ సమస్యలు పెద్ద సవాల్గా మారాయి. గ్రామంలోని ప్రధాన రహదారి పూర్తిగా అధ్వాన స్థితిలో ఉండటంతో వాహన దారులు, పాదచారులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. వర్షకాలంలో రోడ్డుపై గుంతల్లో నీరు నిలిచి ప్రమాదాలకు దారితీస్తుండగా, ఎండా కాలంలో దుమ్ము ధూళితో ప్రజలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఇక గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. మురికి నీరు రోడ్లపైకి వచ్చి నిలవడంతో దుర్వాసనతో పాటు దోమల బెడద పెరిగి, జ్వరాలు, ఇతర వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సరైన కాలువలు లేక మురుగు నీరు ఇళ్ల ముందే నిలిచిపోతుండటంతో జీవన నాణ్యత దెబ్బతింటోంది. మహిళలు, చిన్నారులకు కీలకమైన అంగన్వాడీ కేంద్రాల పరిస్థితి కూడా దయనీయంగా ఉంది. స్వంత భవనాలు లేకపోవడంతో అద్దె భవనాల్లో అంగన్వాడీలు కొనసాగుతున్నాయి. దీనివల్ల చిన్నారులకు సరైన వసతులు, భద్రత లభించడం లేదని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇన్ని సమస్యలు ఉన్నప్పటికీ, గ్రామం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పరిధిలో ఉండటం విశేషం. కనీస మౌలిక సదుపాయాలు కూడా అందకపోవడంపై ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. నూతనంగా ఎన్నికైన గ్రామ పాలకవర్గం వెంటనే స్పందించి రోడ్లు, డ్రైనేజీ, అంగన్వాడీ భవనాల నిర్మాణంపై దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామా న్ని గాడిలోకి తీసుకురావాలంటే సమగ్ర అభివృద్ధి ప్రణాళికతో పాటు సంబంధిత అధికారుల సమన్వయం అవసరమని, అప్పుడే మహాత్మా నగర్కు నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.








## నేటి ప్రజావాణి రద్దు

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నేటి(సోమవారం) ప్రజావాణి కార్యక్ర మం రద్దు చేసినట్లు కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. రెండో సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 లో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు ఈ నెల 22వ తేదీన ప్రమాణ స్వీకారం చేయనున్నందున అధికార యంత్రాంగం ఆయా పనులలో నిమగ్నమై ఉంటారని పేర్కొన్నారు. ఈ కారణంగా ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిం దని తెలిపారు. ఈ నెల 29వ తేదీ నుండి యధాతథంగా ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## గట్టుభూత్కూరు గ్రామంలోని దేవాలయాలలో చోరి

**సూర్య గంగాధర**



గంగాధర మండలం లోని గట్టుబూత్కూరు గ్రామంలోని పెద్దమ్మ దేవాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. వివరాల ప్రకారం దేవాలయంలోని ఆరు గ్రాముల బంగారు పుస్తెలు ,ఇత్తడి పళ్లెం , ఇత్తడి ప్రమిదలు ఇత్తడి హారతి దొంగలించారన్నారు. వీటి విలువ సుమారుగా 20వేల వరకు ఉంటుందని, ఇదే రోజు ఎల్లమ్మ దేవాలయంలో కూడా గుర్తు తెలియని వ్యక్తులు దేవాలయంలోని ఏడు గ్రాముల బంగారు పుస్తెలు, ఒక ముక్కు పోగు, ఇత్తడి హారతి ప్లేటు, రెండు ఇత్తడి ప్రమిదలు దొంగలించడం జరిగింద న్నారు. వీటి విలువ సుమారుగా 22 వేల వరకు ఉంటుందన్నారు. ఈ దొంగతనాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## మండల స్థాయి గణిత టాలెంట్ పోటీ పరీక్షలు

**- ప్రతిభ చాటిన చల్లూరు విద్యార్థులు**

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని కోర్కల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జిల్లా విద్యాధికారి ఆదేశానుసారం ఆదివారం మండల స్థాయి గణిత టాలెంట్ పోటీ పరీక్షలు నిర్వహించగా, అందులో చల్లూరు పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు తెలంగాణ గణిత ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు వెంకట నరసింహ రెడ్డి, రాజేంద్ర ప్రసాద్ లు తెలిపారు. ఈ పోటీల్లో ఆదర్శ పాఠశాల, కెజిబివి పాఠశాల, అన్ని ప్రభుత్వ పాఠశాలలు నుండి ముగ్గురు విద్యార్థుల చొప్పున హాజరయ్యారు. పోటీ ఫలితాల్లో జిల్లా పరిషత్ పాఠశాలల కేటగిరి నుండి చల్లూరు ఉన్నత పాఠశాల ఈ. విష్ణు, ఎస్. హరిప్రియ, సిహెచ్. అక్షితలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. రెసిడెన్షియల్ పాఠశాలల కేటగిరి నుండి కెజిబివి నుండి నవ్యత, అక్షర ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలవగా ఆదర్శ పాఠశాల నుండి బి. నర్సింహ రెడ్డి అనే విద్యార్థి తృతీయ స్థానంలో నిలిచినట్లు వారు వివరించారు. కాగా విజేతలను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కోర్కల్ ప్రధానోపాధ్యాయుడు పి. శ్రీకాంత్ తో పాటు గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జనావాసంలోకి దుప్పి

**- ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించిన గ్రామస్థులు**

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని గౌరెడ్డిపేట గ్రామంలో జనావాసంలోకి ఆదివారం దుప్పి రావడంతో గ్రామస్తులు పట్టుకున్నారు. వెంటనే గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. సంఘటన స్థలం కు ఫారెస్ట్ రేంజ్ అధికారి సతీష్ కుమార్, ఫారెస్ట్ బీట్ అధికారి రామ్మూర్తి, సెక్షన్ అధికారి మంగిలాల్ చేరుకొని దుప్పి పరీక్షించి గుట్ట వైపు వదిలిపెట్టారు. వన్యప్రాణుల రక్షణ అందరి బాధ్యత అని ఫారెస్ట్ రేంజ్ అధికారి సతీష్ తెలిపారు.

# కాంగ్రెస్ లో చేరిన పలువురు సర్పంచులు

**సూర్య తిమ్మాపూర్**

త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో తిమ్మాపూర్ మండలం జూగుండ్ల సర్పంచ్ పురం శ్వేత, ఉప సర్పంచ్ దాడి సంపత్, గన్నేరువరం మండలం హన్మాజీపల్లి సర్పంచ్ నందికొండ అంజిరెడ్డి, మానకొండూర్ మండలం వెల్ది గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు, మానకొండూర్ మాజీ సర్పంచ్ రొడ్డ పృథ్వీ,బీఆర్ఎస్ వెల్ది గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి మడ్డి చంద్రయ్య తదితరులకు ఆయన కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి అనేక మంది సర్పంచులు, వార్డు సభ్యులు, ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారన్నారు. కాంగ్రెస్ లో చేరిన



వారంతా ప్రభుత్వ పథకాలను పేదలకు చేరువయ్యేలా చూడాలని, అలాగే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా త్వరలో జరుగనున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్, గన్నేరువరం మండలాల పార్టీ అధ్యక్షులు నంద గిరి రవీంద్రచారి, ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి,శ్రీగిరి రంగారావు, మామిడి అనిల్ కుమార్, కె.ఎల్లారెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, బుర్ర తిరుపతిగౌడ్, కరుణాకర్ రెడ్డి, రాజయ్య, ద్యావ శ్రీనివాస్ రెడ్డి,మడుపు ప్రేమ్ కుమార్, తాళ్లపల్లి నరేష్, ఎండీ ఇర్ఫాన్,కొత్తకొండ శంకర్, కోంద్ర సురేష్, ఎర్రోళ్ల కవిత, మహమూద్, బషీర్, శ్రీకాంత్, ఆసిఫ్, రాకేష్, సుమన్, వినోద్, అశోక్, బక్కారెడ్డి, రుద్రవరం సాయి కుమార్, ముష్కం రాజు కుమార్ మాంకాలి కృష్ణవేణి, జేరిపోతుల సతీష్, రుద్రవరం స్వరూప, ఎడ్ల కనుకా రేడ్డి చల్లూరి విశ్వనాథం, నలువాల రవీందర్ రావు, పోచంపల్లి శ్రీనివాస్, నలువాల ప్రభాకర్ రావు, నలువాల గోపాల్ రావు, శ్రీనివాస్, పోలు శ్రీనివాస్, ఎనగంటి భావనారుషి, కోల వీరేశం, మాజీ ఉప సర్పంచ్ నలువాల రవీందర్ రావు, నలువాల కనుకయ్య, ఎనగంటి శ్రీకాంత్, మునిగాల లక్ష్మిరాజం, చింతల సత్యనారాయణ, తాళ్లపల్లి సంపత్, తాళ్లపల్లి శ్రీనివాస్, తొడుపునూరి వీరేశం, కోల వీరేశం, గంప చంద్రమౌళి, మడ్డి పర్శరాములు, మడ్డి చంద్రయ్య, మడికంటి విక్రమ్, శ్రీనివాస్, గూటం అనిల్ రెడ్డి, అనపురం శ్రీనివాస్,ఆరెపల్లి రవి, శివ, పర్లపల్లి కనుకయ్య, అంతగిరి ఫణీంద్ర, రామగిరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ఉత్సాహానికి వేదికైన అద్వితా ప్రీమియర్ లీగ్

**సూర్య కరీంనగర్**

అద్వితా ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన వార్షిక క్రీడా వేడుక "అద్వితా ప్రీమియర్ లీగ్ (APL)" ఘనంగా జరిగింది. ఈ క్రీడా సంబరంలో తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని, ఆరోగ్యం–ఐక్యత–క్రీడాస్ఫూర్తిని అద్భుతంగా ప్రదర్శించారు.క్రీడా వేడుకలు ఉదయం అథ్లెటిక్స్



పోటీలతో ప్రారంభమయ్యాయి. అనంతరం దీప ప్రజ్వలన, సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు, బెలూన్ విడుదలతో ఘనమైన ప్రారంభోత్సవం జరిగింది. ఈ లీగ్లో (ఇండోర్ & అవుట్డోర్) పురుషులు, మహిళలు సమానంగా పాల్గొని బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, చెస్, త్రోబాల్, ఖో–ఖో, క్రికెట్ లీగ్లలో ప్రతిభ చూపారు. ఈ కార్యక్రమానికి అద్వితా ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ కొమరయ్య సౌగాని, డైరెక్టర్ అనుదీప్ సౌగాని ప్రోత్సాహం విశేషంగా నిలిచింది. ప్రిన్సిపల్ మాధురి శ్వేత మాట్లాడుతూ, తల్లిదండ్రులు–పాఠశాల అనుబంధాన్ని బలోపేతం చేసే వేదికగా APL నిలిచిందని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ దివ్య కార్యక్రమాన్ని సమర్థవంతంగా



సమన్వయం చేశారు. ఈ విజయానికి ప్రధాన కారణమైన PET విభాగ ఉపాధ్యాయులు మహిపాల్, మహేశ్, రాకేష్, వినయ్ కి వారి అద్భుతమైన సమన్వయం, కృషికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. మొత్తంగా, అద్వితా ప్రీమియర్ లీగ్ తల్లిదండ్రుల సమైక్యతకు, ఆరోగ్యకర జీవనశైలికి ప్రతీకగా నిలిచింది.

# చలి తీవ్రతతో.... తల్లడిల్లుతున్న పారిశుద్ధ్య కార్మికులు

## - చలి పెరిగిన తప్పని పని

**సూర్య, హుజురాబాద్**

రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతుండడంతో తెల్లవారుజామునే పట్టణాలను, గ్రామాలను శుభ్రం చేసే పారిశుద్ధ్య కార్మికులు తమ పనిని చేయడానికి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. గత 15 రోజులుగా రాష్ట్రంలో, జిల్లాలో చలి తీవ్రత తీవ్రంగా పెరగడం... చల్లటి గాలులు వీయడం... తెల్లవారుజామున పనిచేసే పారిశుద్ధ్య కార్మికుల పరిస్థితి వర్ణనాతీతం. పట్టణాలను, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తెల్లవారు జామున ఐదు గంటలకే రోడ్లపై వారి పని ప్రారంభమవుతుంది. ఐదు గంటలకే కార్మిక ులంతా వారికి కేటాయించే ప్రాంతాలకు వెళ్ళిపోతారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజలు బయటికి రావడానికి భయపడుతుండగా పారిశుద్ధ్య కార్మికులు మాత్రం తమ విధి నిర్వహణ చేయడం కోసం ఎంత చలివున్న స్వెటర్లు, తువ్వాలలు కట్టుకొని పట్టణాన్ని, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికి... చేతులు గడ్డకట్టే పరిస్థితి ఉన్నా కూడా తప్పనిసరి పరిస్థితుల్లో వారు తమ విధులను సమర్థవంతంగా చేస్తున్నారు. చలి తీవ్రత ఎక్కువగా ఉందని... వేరే సమయంలో శుభ్రం చేసే పరిస్థితి ఉండదు... ఎంత చలివున్న... చలి గాలులు వీస్తున్న... పారిశుద్ధ్య కార్మికులు మాత్రం తమ పనిని తప్పనిసరిగా చేస్తూ గ్రామాలను పట్టణాలను అందంగా తయారు చేస్తున్నారు. ఉదయం 5 గంటల నుండి ఏడు గంటల లోపు తమ పనులు పూర్తి చేయాల్సి ఉంటుంది. చలిగాలులు తీవ్రంగా వీస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇతర అధికారులు గాని ప్రజలు గాని బయటికి రావడానికి భయపడి ఎండ వచ్చిన తర్వాతనే వారి రోజువారి పనులు చేసుకుంటున్నారు. కానీ పారిశుద్ధ్య కార్మికులు మాత్రం తప్పనిసరి పరిస్థితుల్లో తమ విధులను నిర్వర్తిస్తూ ఉన్నారు.





## 5 గంటలకే అటెండెన్స్

**- సూపర్ వైజర్ ప్రతాపరాజు....**

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే పనిలో భాగంగా 5 గంటలకే పారిశుద్ధ్య కార్మికుల హాజరు తీసుకుంటామని, వారికి ఏ ఏ ప్రాంతాల్లో శుభ్రం చేయాలో వివరించి పంపిస్తామన్నారు. చలి ఉన్నప్పటికి పట్టణాన్ని శుభ్రంగా ఉంచడం కోసం కష్టపడుతున్నట్లు సూపర్ వైజర్ ప్రతాప రాజు తెలిపారు.

## చలి ఉన్న తప్పదు....

**- కార్మికుడు సమ్మయ్య...**

ఎంత చలి ఉన్నా తట్టుకొని పారిశుద్ధ్య పనులు నిర్వహించడం ప్రతిరోజు చేస్తుంటామని మున్సిపల్ కార్మికుడు సమ్మయ్య అన్నారు.

# ఉపాధి హామీ పథకం నుండి గాంధీ పేరు తొలగింపు పై కాంగ్రెస్ నిరసన

**సూర్య, వీణవంక**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం భారత జాతిని అవమానపరచడమేనని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో స్థానిక గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉపాధి హామీ పథకం నుండి గాంధీ పేరును తొలగించడం ప్రధాని మోడీ, అమిత్ షాల కుటిల రాజకీయాలకు నిదర్శనమని మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ సాహెబ్ హుస్సేన్ విమర్శించారు. 2006 ఫిబ్రవరి 2న అప్పటి యూపీఏ ప్రభుత్వం (సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్) గ్రామీణ పేదల జీవనోపాధి భద్రత కోసం, ఏడాదికి 100 రోజుల పని కల్పించే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. దేశంలో మహాత్మా గాంధీ చరిత్రను, ఆశయాలను తుడిచిపెట్టాలని బిజెపి ప్రయత్నిస్తోందని, కానీ భారతదేశం ఉన్నంత కాలం మహాత్ముని పేరు నిలిచే ఉంటుందని వారు ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, దేశ ప్రజల మనోభావాలను గౌరవిస్తూ పథకంలో మహాత్మా గాంధీ పేరును యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కంకణాల జగదీశ్వర్ రెడ్డి, బొంగోని ప్రశాంత్, పెద్ది కుమార్, రామకృష్ణ, రాకేష్ పాల్గొన్నారు.

# సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల పట్ల యాజమాన్యం చిన్నచూపు

## - బీజేపీ నేత మొలుమూరి శ్రీనివాస్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల పట్ల యాజమాన్యం చిన్నచూపు చూపిస్తుందని జిల్లా ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ములుమూరి శ్రీనివాస్ ఆరోపించారు. డిసెంబర్–23వ తేదీన సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించకపోవడం కార్మికులకు జరిగిన అవమానం అని, సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని ఈసారి అట్టహాసంగా నిర్వహించకపోవడం అత్యంత బాధాకరమైన విషయమని అన్నారు. 127 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన సింగరేణి సంస్థలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదని, ఆవిర్భావ దినోత్సవాన్ని కార్మిక కుటుంబాలు ఆనంద ఉత్సవాలతో సింగరేణిలో సేవా మహిళలు అనేక కార్యక్రమాలు నిర్వహించేవారు కానీ, ఇప్పుడు ఆ ఆనందం లేకుండా చేశారని, బాధలో కార్మిక కుటుంబాలు కార్మికుల రక్తం–చెమట తో నిలబడిన సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని విస్మరించడం అంటే కార్మికుల త్యాగాన్ని, వారి ఆత్మగౌరవాన్ని తృణీకరించినట్టే అని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ నిధులను ఇష్టారాజ్యంగా ఖర్చు చేస్తూ, కార్మికులకు గౌరవ సూచకమైన ఆవిర్భావ దినోత్సవాన్ని మాత్రం చేయకపోవడం మరింత దురదృష్టకరం. ఇది యాజమాన్య నిర్లక్ష్యానికి, ప్రభుత్వ ఉదాసీనతకు నిదర్శనం అని, కార్మికుల కోసం కేటాయించాల్సిన నిధులు ఎక్కడ ఖర్చవుతున్నాయో స్పష్టత ఇవ్వాలని, వెంటనే సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని గౌరవప్రదంగా నిర్వహించి, కార్మికుల మనోభావాలను గౌరవించాలని డిమాండ్ చేశారు. ఫుట్ బాల్ ఆటకు పది కోట్లు కేటాయించి కార్మికుల సంతోషానికి డబ్బులు లేవు అని చెప్పడం విడ్డూరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు మెరుగు శ్రీకాంత్, కన్యకా పరమేశ్వరి దేవాలయం వ్యవస్థాపకుడు దొంతుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాపోటిలలో మైనారిటీ విద్యార్థుల ప్రతిభ

**సూర్య గంగాధర**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా మైనారిటీ గురుకుల పాఠశాల క్రీడాపోటీలలో గంగాధర మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ వారుణి ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియం లో 8వందల మంది విద్యార్థులు పాల్గొని,జరిగిన క్రీడాల ముగింపు కార్యక్రమంలో ఓవరల్ ఛాంపియన్ బహుమతి అందుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డి ఐ వో సుభాష్, ఆర్ ఎల్ సి విమల, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.





# పివితో దేశానికి అంతర్జాతీయ ఖ్యాతి

## - పివి ప్రభాకర్ రావు

**సూర్య, హుజురాబాద్**

దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన పివి నరసింహారావు చేపట్టిన ఆర్థిక సంస్కరణలతో మన దేశానికి అంతర్జాతీయ ఖ్యాతి లభించిందని మాజీ ప్రధాని పివి తనయుడు, పివి గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పివి ప్రభాకర్ రావు అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలో సైదాపూర్ రోడ్ లో మాజీ ప్రధాని పివి నరసింహ రావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రభాకర్ రావు మాట్లాడుతూ పివి నరసింహారావు కు హుజురాబాద్ ప్రాంత%శీ%తో, ఇక్కడి ప్రజలతో అవినాభావ సంబంధం ఉందని అన్నారు. ఎక్కువ పనిచేసి తక్కువ మాట్లాడాలన్నదే తన తండ్రి పివి సిద్ధాంతమని, 17 భాషలు వచ్చినప్పటికి అంతర్జాతీయ ఖ్యాతి గాంచినప్పటికి సాదాసీదాగా తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబంగా ఆయన వేష భాషలు ఉండేవని అన్నారు. ఆయన ప్రధాన మంత్రిగా పని చేసిన ఈ ప్రాంతంతో



ఆయనకున్న అవినాభావ సంబంధం విడదీయరానిదని అన్నారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, ప్రధానమంత్రిగా ఆయన పని చేసినప్పటికి తన వ్యక్తిత్వాన్ని ఎప్పుడు మార్చుకోలేదన్నారు. దేశ అభివృద్ధి కోసం అనేక రకాల సంస్కరణలు అనేక విషయాల్లో కొత్త కొత్త ఆవిష్కరణలు మొదలెట్టిన మహా మేధావి పివి అని అన్నారు. ప్రజల డిమాండ్ మేరకు పివి జిల్లా ఏర్పాటు చేయడం సమంజసమేనని అన్నారు. అనంతరం మాజీ ఎంపి కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు మాట్లాడుతూ పివి నరసింహ రావు గ్రామీణ ప్రాంతం నుండి స్వయం శక్తితో ఎదిగి దేశమే కాకుండా ప్రపంచం గర్వపడేలా పరిపాలన చేశారని అన్నారు. ఆయన నిగర్వి అని, తన పని తాను చేసుకోవడం, దేశాన్ని అభివృద్ధి చేయడమనే విషయం తప్ప ఇతర విషయాలు ఆయన పట్టించుకోలేదని అన్నారు. దేశ అభివృద్ధిలో పివి పాత్ర చెరగని ముద్ర లాంటిదని అన్నారు. అనంతరం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు మాట్లాడుతూ పివి నరసింహారావు ఒక వ్యక్తి కాదని, ఆయన దేశానికి ఒక శక్తి లాంటివాడని, ఆయన చూపిన బాట భావితరాలకు ఆచరణీయమని అన్నారు. భవిష్యత్ తరాలకు పివి మార్గదర్శిలాంటివాడని, ఆయన అడుగుజాడల్లో మనం నడవాలని అన్నారు. పివి జిల్లా ఏర్పాటు కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వావిలాల ఖాదీ ప్రతిష్టన్ అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, పివి సేవా సమితి అధ్యక్షుడు తూముల వెంకట రెడ్డి, అలయన్స్ అధ్యక్షుడు బత్తుల మనోజ్ కుమార్, టి. మాధవ రావు, తోట రాజేంద్రప్రసాద్, గుడిపాటి జైపాల్ రెడ్డి, డాక్టర్ విద్యాసాగర్, బెల్లి రాజయ్య, బీమోజు సదానందం, విష్ణుదాసు గోపాల్ రావు, ఐవి. నరేష్, ఐవి. రమేష్, సాగి సుధాకర్ రావు, రవీందర్, కొండా గణేష్, కాసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచనలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి.

**సూర్య, జగిత్యాల**

జగిత్యాల జిల్లాలో కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి అనంతుల కాంతారావు తెలంగాణ శక్తి పత్రిక ఎడిటర్ ,%u%6 న్యూస్ ఛానల్ సీఈఓ పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, వాటిలో అంటరానితరాన్ని అ నుండి సమాజాన్ని చైతన్య పరచడానికి కృషి చేశారన్నారు. మనుషులంతా ఒక్కటే అజ్ఞానత నుండి జ్ఞానం వైపుకు నడిపించుట కొరకు విప్లమాత్మకమైన మార్పు కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ ముక్ నాయక్. బహిష్కృత భారత్. సమత. జనతా ( ప్రబుద్ధ భారత్ ) పత్రిక



పత్రికలు స్థాపించి సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని అన్నారు. అదేవిధంగా తల్లి గర్భంలో ఉన్న శిశు వు నుండి మొదలుకొని కాటికి కాలు చాపే వయసు ఉన్నటువంటి వారి కొరకు అంబేద్కర్ తన చెమట చుక్కలు రక్తం గా మార్చి ప్రతి అంబేద్కర్ ఎన్నో అవమానలు ఎదురైనా ఉన్నత చదువులు చదివి విద్యా అనే ఆయుధం ద్వారా భారత దేశ రాజ్యాంగం రచన బాధ్యతలు మోసి పిడిత వర్గాల బలం, బలగం అయ్యారని కొని యాడారు. ఇట్టి కార్యక్రమం నిర్వాహకుడు నల్ల శ్యామ్ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి మేనేనీ రవీందర్ రావు, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రాగం రమేష్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగాల సంఘం అధ్యక్షులు కాయితి శ్రీనివాస్, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆర్, శ్రీనివాస్, మాజీ సర్పంచులు దాసరి లచ్చయ్య, రుద్ర శ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ జిల్లా నాయకులు ధూమాల గంగాధర్, రుద్ర మనోహర్, కంటే అంజయ్య, అడ్వకేట్ ఉమా మహేష్, బొట్ల రత్నయ్య,అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ

## - హాజరైన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య, రుద్రంగి**

రుద్రంగి మండల కేంద్రంలో అయ్యప్పస్వామి పడిపూజ ఆదివారం వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అయ్యప్పస్వామి ఆలయంలో ద్వితీయ సంవత్సరం నిర్వహించిన పడిపూజను గురుస్వామి శ్రీ చక్రవర్తుల పురుశోత్తమ చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్పస్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక మండపాలలో ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలు, పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. అష్టాదశ కలశాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సర్పంచ్ గండి నారాయణలు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు





నిర్వహించారు. దాదాపు 50 మంది అయ్యప్ప మాలాధారణ స్వాములు, భక్తులు అయ్యప్ప స్వామి శరణ గోషణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. అయ్యప్ప భక్తులు భజనలతో మండపం హోరెత్తించి, స్వామి వారికి పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి పడిపూజకు హాజరైన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, ఉప సర్పంచ్ మాడిశెట్టి అభిలాష్, నాయకులు తర్రె మనోహర్, మంచె రాజేశం, మాడిశెట్టి ఆనందం, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, పల్లి గంగాధర్, ఎర్రం అరవింద్, గంధం మనోజ్ లతో పాటు అయ్యప్ప భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన కిష్టాపూర్ సర్పంచ్

## - సర్పంచ్ పాలకవర్గ సభ్యులను సన్మానించిన మేడిపల్లి

**సూర్య, రామడుగు**

రామడుగు మండలం కిష్టాపూర్ గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన వేల్పుల మల్లేశం వార్డ్ సభ్యులు వేల్పుల రవి రాజేష్ మంగళారపు లచ్చయ్య లు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం చొప్పదండి నియోజకవర్గం లో చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజా సేవకు ఆకర్షితులై నేడు కాంగ్రెస్ పార్టీ లో చేరమని తెలిపారు. ఈకార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ మాజి సింగిల్విండో చైర్మన్ మురళి కృష్ణ రెడ్డి షానగర్ మాజి ఎంపిటిసి కటుకం రాజిరెడ్డి ఉపసర్పంచ్ కటుకం మనీష్ జగన్ వర్ధన్ శ్రీకర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో చేరిన రామకృష్ణాపూర్ సర్పంచ్..

## - తాజా చేరికతో 44 కి పెరిగిన సర్పంచుల సంఖ్య...

## - గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..

**సూర్య, వీణవంక**

ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటగా,తాజాగా వీణవంక మండల పరిధిలోని రామకృష్ణాపూర్ గ్రామ సర్పంచ్ దూడపాక శ్రీవేణి–రాజు,చేరికతో మరింత బలపడింది.ఈ మేరకు ఆదివారం నాడు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్.గడిచిన రెండు సంవత్సరాలుగా హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలో ఏ ఎన్నిక వచ్చినా ప్రజలు కాంగ్రెస్ పార్టీని నిండు మనస్సుతో ఆశీర్వదిస్తున్నారని,ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఉందని ,గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై పరిష్కారం చూపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం నుండి గాంధీ పేరు తొలగింపు పై కాంగ్రెస్ నిరసన

**సూర్య, వీణవంక**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం భారత జాతిని అవమానపరచడ మేనని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో స్థానిక గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఉపాధి హామీ పథకం నుండి గాంధీ పేరును తొలగించడం ప్రధాని మోడీ, అమిత్ షాల కుటిల రాజకీయాలకు నిదర్శనమని మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ సాహెబ్ హుస్సేన్ విమర్శించారు. 2006 ఫిబ్రవరి 2న అప్పటి యూపీఏ ప్రభుత్వం (సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్) గ్రామీణ పేదల జీవనోపాధి భద్రత కోసం, ఏడాదికి 100 రోజుల పని కల్పించే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కంకణాల జగదీశ్వర్ రెడ్డి, బొంగోని ప్రశాంత్, పెద్ది కుమార్, రామకృష్ణ, రాకేష్ పాల్గొన్నారు.

# క్రీడాపోటిలలో మైనారిటీ విద్యార్థుల ప్రతిభ

**సూర్య, గంగాధర**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా మైనారిటీ గురుకుల పాఠశాల క్రీడాపోటీలలో గంగాధర మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ వారుణి ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియం లో 8వందల మంది విద్యార్థులు పాల్గొని,జరిగిన క్రీడాల ముగింపు కార్యక్రమంలో ఓవరల్ ఛాంపియన్ బహుమతి అందుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డి ఐ వో సుభాష్, ఆర్ ఎల్ సి విమల, విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు.

# నేడు పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**సూర్య, జూలపల్లి**

పంచాయతీలకు సర్పంచుల పదవి కాలం పూర్తయి దాదాపు 22 నెలల తర్వాత ప్రభుత్వం మళ్లీ ఎన్నికలు నిర్వహించడంతో కొత్తవారిని ప్రజలు ఎన్నుకున్నారు. దాదాపు రెండు సంవత్సరాల కాలంగా గ్రామాలకు సర్పంచ్లు లేకపోవడం మూలంగా నిధులు సక్రమంగా రాకపోవడంతో అభివృద్ధి కుంటుపడిపోయింది. కేవలం పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలోనే పంచాయతీలు కాలం వెళ్లదీస్తూ వచ్చాయి. మండలంలోని 13 పంచాయతీల పరిధిలో నిధులు లేకపోవడం మూలంగా కేవలం ఎమ్మెల్యే ఇచ్చిన నిధులతోనే కాస్త కూస్తో సీసీ రోడ్లు,రహదారులు అభివృద్ధి చేసుకుంటూ వస్తున్నా పరిస్థితి నెలకొంది. ప్రధానంగా వీధి లైట్లు, అత్యవసర పనులకు పంచాయతీల నిధులే కీలకంగా ఉన్న పరిస్థితుల్లో నిధుల కొరత కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వం ఇటీవల పంచాయతీ ఎన్ని కలు నిర్వహించడంతో మండలవ్యాప్తంగా ఈనెల 14వ తేదీన రెండవ విడతలోనే పూర్తయ్యి సర్పంచులను ప్రజలు ఎన్నుకున్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం గెలుపొందిన సర్పంచులను ఆయా పంచాయతీల్లో నేడు పాలకవర్గం మొత్తం బాధ్యతలు స్వీకరించనున్నారు. సర్పంచులు బాధ్యతలు తీసుకోనున్న తరుణంలో గ్రామాల్లో ఉన్న ప్రధాన సమస్యలపై దృష్టి సారించి,అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఆయా గ్రామాల్లోని ప్రజలు కోరుతున్నారు.

**- సర్పంచ్ బాధ్యతలు, విధులు**

గ్రామ పాలనలో సర్పంచ్ పాత్ర అత్యంత కీలకం. గ్రామ పంచాయతీకి అధిపతిగా, ప్రభుత్వానికి గ్రామ స్థాయిలో ప్రతినిధిగా, ప్రజలకు అతిచేరువలో ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారానికి సర్పంచ్ కృషి చేస్తారు. అభివృద్ధి పనుల రూపకల్పన నుంచి అమలు వరకు.. ప్రజా సేవల పర్యవేక్షణ నుంచి ప్రభుత్వ పథకాల అమలు వరకు మొత్తం గ్రామపాలన వ్యవస్థ సర్పంచ్ చుట్టూ తిరుగుతుంది. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018 అమల్లోకి వచ్చిన




తర్వాత గ్రామ పంచాయతీలకు మరింత అధికారం, బాధ్యతలు చేకూరాయి.

**పరిపాలన, కార్యనిర్వాహక అధికారాలు**

సర్పంచ్ గ్రామ పంచాయతీకి సంపూర్ణ పాలన అధిపతి

- పంచాయతీ సమావేశాలకు అధ్యక్షత వహించడం, ఎజెండా నిర్ణయించడం, తీర్మానాల అమలు.

-పంచాయతీకార్యదర్శి, సిబ్బంది పనితీరు పర్యవేక్షణ

-గ్రామపంచాయతీ రికార్డులు, డాక్యుమెంట్ల నిర్వహణ పర్యవేక్షణ

- ప్రభుత్వ చట్టాలు, ఆదేశాలు, పథకాల అమలు గ్రా మస్థాయిలో సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవడం.

**ఆర్థిక, నిధుల నిర్వహణాధికారాలు...**

-పంచాయతీ బ్యాంకు ఖాతాలపై సంయుక్త సంతకం అధికారం

- గ్రామ పన్నులు(ఇంటి పన్ను), నీటిపన్ను, తదితర పన్నులు విధించి వసూలు చేయించడం

- వార్షిక బడ్జెట్ పరిశీలన, ఆమోదం పంచాయతీ ఆర్థిక లావాదేవీలన్నింటిపై పర్యవేక్షణ, పారదర్శకత కాపాడడం.

గ్రామ పారిశుద్ధ్యం, చెత్త తొలగింపు, మురుగు నీటిపారుదల వ్యవస్థల పర్యవేక్షణ

పరిశుభ్రత నీటి సరఫరా, ట్యాంకులు, పైపులైన్ల నిర్వహణ

-వీధి దీపాల ఏర్పాటు, మరమ్మతు

- అంతర్గత రహదారులు, కాల్వలు, శ్మశానవాటికలు, వైకుంఠధామాల నిర్మాణం, పర్యవేక్షణ

ప్రభుత్వ స్థలాల్లో సంతలు, మార్కెట్లు, పబ్లిక్ స్థలాల నిర్వహణ నిర్ణయాలు

పథకాల అమలు బాధ్యతలు..

ఉపాధిహామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్), పింఛన్లు, గృహ పథకాలు, అంగన్వాడీలు, పాఠశాలలు, తదితర సంక్షేమ పథకాల అమలుపై పర్యవేక్షణ

అర్హులైన అబ్ధిదారులను గుర్తించడం, వారికి ప్రయోజనాలు చేకూరేలా చూసుకోవడం.

- బలహీనవర్గాలు, మహిళలు, దివ్యాంగులకు సామాజిక భద్రత-సాయం అందేలా చర్యలు తీసుకోవడం

- గ్రామారోగ్యం, పాఠశాలల పనితీరు, అంగన్వాడీ సేవల పర్యవేక్షణ చేయడం

గ్రామ ప్రణాళిక, నియంత్రణాధికారాలు..

గ్రామపంచాయతీ పరిధిలో కొత్త భవణ నిర్మాణాలకు అనుమతులు జారీ

- ప్రభుత్వ ఖాళీ స్థలాల వినియోగంపై పంచాయతీ కి సలహాలు, అవసరాలకు కేటాయించే చర్యలు అనుగుణంగా అవి

- గ్రామాభివృద్ధి ప్రణాళిక(విలేజ్ డెవలప్మెంట్ ప్లానింగ్) తయారీ, అమలు

పంచాయతీ తీర్మానాలను అమలు చేయడం.

పౌరుల భాగ్యస్వామ్యంతో పల్లె ప్రగతి కార్యక్రమాలు నిర్వహించడం.

సర్పంచ్ చేయగలిగే ముఖ్య పనులు..

పర్యావరణ పరిరక్షణ, చెత్తనుంచి సంపద తయారీ, ప్లాస్టిక్ నిషేధం నిర్ణయాలు తీసుకోవచ్చు.

గ్రామసభ తీర్మానాల ద్వారా మద్యపానం, బాల్యవివాహాల నియంత్రణ, గృహహింస వంటి అంశాలపై సమగ్ర చర్యలు తీసుకోవచ్చు.

- రైతు సమన్వయ సంఘాలు, స్థానిక వ్యాపారాలు, చిన్న పరిశ్రమలు, మార్కెట్ అభివృద్ధి వంటి పనులకు ప్రోత్సాహక చర్యలు తీసుకోవచ్చు.

- సర్పంచ్ నిర్ణయాలు పంచాయతీ సభ్యుల మెజారిటీ తీర్మానాలు, గ్రామసభ ఆమోదం, రాష్ట్ర చట్టాలు అన్న మూడు అంశాల ఆధారాలపైనే అమలవుతాయి.

సర్పంచ్ పాలన, అభివృద్ధిలో ప్రధాన బాధ్యతలు నిర్వహిస్తూ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే అవకాశం ఉంది.

## నాలుగు జిల్లాల ఓపెన్ వీకెండ్ ఫ్రెండ్లీ కప్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు

**సూర్య, గంగాధర**

గత 50 రోజుల నుండి జరిగిన టోర్నమెంట్ లో నాలుగు జిల్లాల ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఫైనల్ తో ముగిశాయి. ఫైనల్స్ లో విక్రమ్ వైల్డ్ ఫైర్స్ గంగాధర క్రికెట్ అసోసియేషన్ కరీంనగర్ క్రికెట్ క్లబ్ మధ్య ఫైనల్ మ్యాచ్ కి టాస్ వేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని మ్యాచ్ ప్రారంభించారు. టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న కరీంనగర్ క్రికెట్ క్లబ్ మొదట బ్యాటింగ్ చేసిన విక్రమ్ వైల్డ్ ఫైర్స్ 20 ఓవర్లలో 160 పరుగులు చేయగా రెండోవ బ్యాటింగ్ చేసిన.కరీంనగర్ క్రికెట్ క్లబ్ 12.2 ఓవర్లలో 161 పరుగులు సాధించిన కరీంనగర్ జట్టు విజయం సాధించింది మొదటి బహుమతి 44444 రూపాయలు, రెండవ బహుమతి 22222 రూపాయలు, మూడోవ బహుమతి రాయల్ వేములవాడ నాల్గోవ బహుమతి సూఫ క్రికెట్ క్లబ్ వీరికి బహుమతులు అందజేసిన ముఖ్య నాయకులు. మధురానగర్ సర్పంచ్ వేముల భాస్కర్ ,గంగాధర సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న,ఉప్పరామల్యాల సర్పంచ్ ముద్దం నగేష్ ఉపసర్పంచ్ లు గాలిపల్లి శ్రీనివాస్ ,ప్రభాకర్, వార్డు మెంబర్స్ ప్రణయ్, విక్రమ్ వైల్డ్ ఫైర్స్ ఓనర్ విక్రమ్,ప్రశాంత్ రెడ్డి ఎడ్ల అనిల్,శ్రీహరి,మిట్ట సర్వయ్య,పిట్టల ప్రశాంత్,ముద్దం అనిల్,గంట అనిల్,శ్రీకాంత్,బాచి,విజయ్ వివేక్ కట్ల శ్రీనువాస్,ఉప్పి,మరియు క్రీడాకారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




## గుండారం గ్రామంలో కుటుంబ దత్తత కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామం యందు రామగుండం సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రభుత్వ వైద్య కళాశాల 2024 వ (రెండవ సంవత్సరం) బ్యాచ్ వైద్య విద్యార్థులు 150 మంది, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నరేందర్ ఆదేశానుసారము కుటుంబ దత్తత కార్యక్రమం ( ఫ్యామిలీ అడాప్షన్ ప్రోగ్రాం) చేపట్టడం జరిగింది. క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా ఆరోగ్య ఉప కేంద్రంలోని గుండారం గ్రామ కుటుంబాలను సందర్శించడం జరిగింది. వైద్యవిద్యార్థులు తాము దత్తత తీసుకున్న కుటుంబాలను సందర్శించి వారి యొక్క ఆరోగ్య సమాచారం, కుటుంబ ఆర్థిక స్థితిగతులు ఇంటి పరిసరాల పరిశుభ్రత గురించిన సమాచారాన్ని సేకరించడం జరిగింది. కాలానుగుణంగా వచ్చే ఆరోగ్య సమస్యల గురించి వివరించి ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. విద్యార్థులు ప్రభుత్వం అందించే వివిధ రకాల ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును క్షుణంగా పరిశీలించారు. ఈ సర్వే కార్యక్రమం ను గ్రామ సర్పంచ్ పోచాలు పర్యవేక్షించారు. వైద్య కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్ ఇన్చార్జి డాక్టర్ అఖిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అభినవ్-ట్యూటర్, ఎడ్యుకేటర్ టి. నాగరాజు, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సల్మా, పేరపల్లి సబ్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ సంగీత, సబ్ సెంటర్ ఆశా కార్యకర్తలు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



## నూతన సర్పంచ్‌ను ఘనంగా సన్మానించిన సింగరేణి ఉద్యోగులు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ సీ-2 క్వార్టర్ లలో శనివారం రాత్రి రత్నాపూర్ నూతన సర్పంచ్ గా ఎన్నికైన పల్లె ప్రతిమ పీవీ రావును ఘనంగా సన్మానిం చారు. సీ-2 క్వార్టర్ లలో ఉద్యోగులందరు, కుటుంబ సభ్యులతో కలిసి సర్పంచ్ ను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా వార్డు సభ్యులు బత్తుల రాజమణి-రమేష్, జుట్టు యశోద లను ఘనంగా సన్మానించారు. పలు సమస్యలు విన్నవించారు. సర్పంచ్ సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు భారీగా పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ దాసారపు సరోజన - రాజేందర్ ఆధ్వర్యంలో మండల బిఆర్ఎస్ శ్రేణులు, గ్రామస్థుల మధ్య ఆదివారం స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తో పాటు వివిధ గ్రామాల బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, స్థానిక నేతలు కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం నేతలు టపాసులు కాల్చి నృత్యాలు చేశారు. ఎమ్మెల్యే నిండు నూరేళ్ళు ఇలాంటి వేడుకలు జరుపుకోవాలని పలువురు ప్రజా ప్రతినిధులు, నేతలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, బిఆర్ఎస్ సర్పంచులు జడల రమేష్, మ్యాడగోని తిరుపతి, మహాకళ ఉమ - శ్యామ్ సుందర్ రెడ్డి, మండల కుమార్, మాజీ సర్పంచులు నీల కుమార్, జనార్ధన్ రెడ్డి, ఉప సర్పంచ్ తాళ్ళపల్లి మహేష్, వివిధ గ్రామాల నేతలతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు

## "మెపా" నియోజకవర్గం అధ్యక్షులు గా బియ్యని తిరుపతి ఎన్నిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(మెపా) అధ్యక్షులు గా బియ్యని తిరుపతి ముదిరాజ్ ను నియమించినట్లు మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ)" వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. ముదిరాజ్ జాతి ప్రయోజనాలు కాపాడటం కోసం "మెపా" నిత్యం కృషి చేస్తుందన్నారు.. అనంతరం నూతన అధ్యక్షుడు బియ్యని తిరుపతి ముదిరాజ్ మాట్లాడుతూ.. మెపా అభివృద్ధితోపాటు ముదిరాజ్ జాతి బిడ్డల ఉన్నతికి కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్ కుమార్ , రాష్ట్ర కమిటీ బాధ్యులు,జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## రాజీకి లోక్ అదాలత్ రాజమార్గం

**- సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్**

**సూర్య, వేములవాడ**

లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని, రాజీయే రాజమార్గమని సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ అన్నారు. ఆదివారం జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా వేములవాడ కోర్టులో రాజి కుదుర్చుకున్న కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి కోర్టుల చుట్టు తిరిగి సమయాన్ని వృధా చేయకుండా, ఇబ్బంది పడకుండా రాజి కుదుర్చుకునే కేసులను పరిష్కరించుకొని ప్రశాంతంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి గద్దం సత్యనారాయణ రెడ్డి, సీనియర్ జూనియర్ సివిల్ కోర్టు ఏపీపీలు అవధూత రజనీకాంత్, పెద్ది విక్రాంత్, లోక్ అదాలత్ మెంబర్స్ నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్ గౌడ్ పొత్తూరు అనిల్ కుమార్, నక్క దివాకర్, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

